తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :215 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 18 సోమవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

## భారత్ అరుదైన ఘనత..

### హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతం



తెలుగు వెలుగు ప్రతినిధి

హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి డీఆర్‌డీవో ఈ క్షిపణిని ఆదివారం ఉదయం విజయవంతంగా పరీక్షించింది. ఇది 1500 కిలోమీటర్లకు మించిన వివిధ పే లోడ్లను సునాయాసంగా లక్ష్యానికి తీసుకెళ్లగలదు. ఈ విషయాన్ని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు.దీర్ఘ శ్రేణి హైపర్ సోనిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించడంతో భారత్ ఓ పెద్ద మైలు రాయిని దాటిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ చారిత్రక ఘట్టంతో అత్యాధునిక మిలటరీ టెక్నాలజీని సాధించిన అతి కొద్ది దేశబుూల జాబితాలో భారత్ కూడా చేరినట్లయ్యిందని వెల్లడించారు. ఈ మేరకు హైపర్ సోనిక్ క్షిపణి పరీక్షకు సంబంధించిన వీడియోను తన ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో పోస్టు చేశారు.

## విశ్వసుందరిగా నిలిచిన డెన్మార్క్ బ్యూటీ

తెలుగు వెలుగు ప్రతినిధి

మిస్ యూనివర్స్ పోటీల్లో డెన్మార్క్‌కు చెందిన 21 ఏళ్ల విక్టోరియా కెజార హెల్విగ్ విజేతగా నిలిచింది. మెక్సికో వేదికగా జరిగిన మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో 125 మంది పోటీ పడగా.. విక్టోరియా విశ్వసుందరి కిరీటాన్ని దక్కించుకుంది. ఆదివారం జరిగిన మిస్ యూనివర్స్ 73వ ఎడిషన్ పోటీల్లో విజేతగా నిలిచిన విక్టోరియాకు 2023 మిస్ యూనివర్స్ షెన్నిస్ పలాసియోస్ విశ్వసుందరి కిరీటాన్ని అలంకరించింది.ఈ మిస్ యూనివర్స్ పోటీల్లో నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా మొదటి రన్నరప్‌గా నిలిచింది. మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్‌ట్రాన్ రెండో రన్నరప్‌గా నిలిచింది. ఈ మిస్ యూనివర్స్ 2024 గ్రాండ్ ఫినాలేలో భారత్‌కు చెందిన రియా సింఘా కూడా పాల్గొంది. అయితే ఆమె టాప్ 30లోనే ఆగిపోయింది.






## ఆ వివరాలు ఇవ్వకపోతే రూ.10లక్షల జరిమానా..

### పన్ను చెల్లింపుదారులకు ఆదాయపు పన్నుశాఖ వార్నింగ్..!

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆదాయపు పన్నుశాఖ పన్ను చెల్లింపుదారులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. విదేశాల్లో ఉన్న ఆస్తులతో పాటు విదేశాల్లో ఆర్జించిన ఆదాయాన్ని వెల్లడించకుంటే రూ.10లక్షల వరకు జరిమానా విధిస్తామని ఆదివారం హెచ్చరిస్తూ.. కంప్లయన్స్ కం అవేర్‌నెస్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఆదాయపు పన్ను రిటర్న్‌లో ఇందుకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని పన్ను చెల్లింపుదారులకు సూచించింది. భారతీయ పన్ను చెల్లింపుదారులు విదేశీ బ్యాంక్ ఖాతా, నగదు రూప బీమా, యాన్యుటీ కాంట్రాక్ట్, సంస్థ, వ్యాపారంలో ఆర్థిక భాగస్వామ్యం, రియల్ ఎస్టేట్, కస్టోడియల్ ఖాతా, ఈక్విటీ, రుణ వడ్డీ వంటి ఏదైనా మూలధన ఆస్తి గురించి సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని ఆర్థిశాఖ పేర్కొంది.పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం 'పన్ను విధించదగ్గ పరిమితి కంటే తక్కువగా' ఉన్నప్పటికీ తమ ఐటీఆర్‌లో విదేశీ ఆస్తి విదేశీ మూలధార ఆదాయం షెడ్యూల్‌ని తప్పనిసరిగా పూరించాలని చెప్పింది. ఐటీఆర్‌లో విదేశీ ఆస్తులు, ఆదాయాన్ని బహిర్గతం చేయని పక్షంలో రూ.10లక్షల జరిమానా విధించనున్నట్లు స్పష్టం చేసింది. 2024-25కి సంబంధించి ఇప్పటికే ఐటీఆర్‌ను దాఖలు చేసిన పన్ను చెల్లింపుదారులకు క్యాంపెయిన్‌లో భాగంగా సందేశాలు, ఈ-మెయిల్స్‌ను పంపనున్నట్లు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ పేర్కొంది. ఐటీఆర్ (ఏవై 2024-25)లో విదేశీ ఆస్తుల వివరాలను ఇవ్వని వారికి గుర్తు చేయడమే ఈ ప్రచారం ఉద్దేశమని పేర్కొంది. ఐటీఆర్ ఫైల్ చేయడానికి చివరి తేదీ డిసెంబర్ 31గా గడువు నిర్ణయించిన విషయం తెలిసిందే.

## సీఎం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు మాత్రం గడప దాటడం లేదు..

### రేవంత్‌పై హరీశ్‌రావు సెటైర్లు



బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన గురుకులాలు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకి దిగజారిపోతుండటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయని అన్నారు. విద్యా శాఖతో పాటు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, మైనార్టీ శాఖలు నిర్వహణలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యం, అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహించే శాఖల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక మిగతా శాఖల పనితీరు గురించి చెప్పాల్సిన పనిలేదని హరీశ్‌రావు అన్నారు. ఇంకెంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవాలి ముఖ్యమంత్రి గారూ అని నిలదీశారు. ఇంకెప్పుడు మీ కార్యచరణ మొదలుపెట్టి విద్యార్థులను కాపాడుతారని ప్రశ్నించారు. ఈ చావులకు ప్రభుత్వం బాధ్యత వహించి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిన గురుకులాలు.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకి దిగజారిపోతుండటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయని అన్నారు. విద్యా శాఖతో పాటు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, మైనార్టీ శాఖలు నిర్వహణలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యం, అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు.స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహించే శాఖల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక మిగతా శాఖల పనితీరు గురించి చెప్పాల్సిన పనిలేదని హరీశ్‌రావు అన్నారు. ఇంకెంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవాలి ముఖ్యమంత్రి గారూ అని నిలదీశారు. ఇంకెప్పుడు మీ కార్యచరణ మొదలుపెట్టి విద్యార్థులను కాపాడుతారని ప్రశ్నించారు. ఈ చావులకు ప్రభుత్వం బాధ్యత వహించి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## మణిపూర్‌లో బీరెన్ సింగ్ ప్రభుత్వానికి షాక్..

### మద్దతు ఉపసంహరించిన ఎన్‌పీపీ

తెలుగు వెలుగు ప్రతినిధి

ఇంఫాల్: మణిపూర్‌లో బీజేపీకి మిత్రపక్షమైన నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) షాక్ ఇచ్చింది. సీఎం బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించింది.రాష్ట్రంలో జాతి హింసను నియంత్రించడంలో, సాధారణ పరిస్థితిని పునరుద్ధరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించింది. కాన్రాడ్ సంగ్మా నేతృత్వంలోని ఎన్‌పీపీ ఆదివారం ఈ మేరకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు లేఖ పంపింది.



వివరాలు 2లో

## ఢిల్లీ ఆప్ ప్రభుత్వంలో కలకలం...

మంత్రి పదవికి రాజీనామా చేసిన కైలాస్ గెహ్లాట్

ఢిల్లీ ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న కైలాస్ గెహ్లాట్

సొంత ప్రభుత్వంపై తిరుగుబాటు

కేజ్రీవాల్ కు లేఖ రాసిన వైనం



వివరాలు 2లో



## కైలాష్ నిష్క్రమణ తర్వాత.. ఆప్‌లో చేరిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్

తెలుగు వెలుగు ప్రతినిధి

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్ ఝా చేరారు.ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

వివరాలు 2లో

### కాళేశ్వరం వల్లే వరిసాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

## పటాపంచలైంది

వరి ఉత్పత్తిలో చరిత్ర సృష్టించిన తెలంగాణ

కాళేశ్వరంతో సంబంధం లేకుండా రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందన్న రేవంత్

ఇది తెలంగాణ రైతుల ఘనత అని కితాబు



తెలుగు వెలుగు ప్రతినిధి

దేశంలోనే వరి సాగు, ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. పంజాబ్ ను అధిగమించి చరిత్ర సృష్టించింది. వానాకాలం సీజన్ లో గతంలో ఎన్నడూ లేని విధంగా 66.77 లక్షల విస్తీర్ణంలో వరిసాగు జరిగింది. ఏకంగా 153 లక్షల టన్నుల వరి ఉత్పత్తి జరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరిసాగు పెరిగిందన్న బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ కుంగి, నీటిని నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా... ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం, సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా... కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండింది. ఇది తెలంగాణ రైతుల ఘనత. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితం. తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం. ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనలు" అని రేవంత్ ట్వీట్ చేశారు.

తెలుగు-వెలుగు

# ఇష్టంగా చదివితేనే విద్యలో రాణింపు

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తెలుగు వెలుగు నవంబర్ 16 మానకొండూర్**

విద్యార్థులు ఇష్టంగా చదివినప్పుడే చదువుల్లో రాణించగలుగుతారని మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మింగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. అంతే కాకుండా విద్యార్థులకు పాఠాలు కూడా బోధించారు.

అనంతరం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇష్టంగా చదివే విద్యార్థులు మాత్రమే చదువుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ, ఆసక్తి కనబర్చాలన్నారు. చాలా మంది విద్యార్థులు గణితంపై ఆసక్తిని కనబర్చరని, అలాంటి వారిలో ఇష్టం పెంచేందుకే ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఎంతోమంది వివిధ రంగాల్లో ఉన్నతస్థానాల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. తాను కూడా సర్కార్ బడిలోనే చదివానన్నారు.



# సహకార వారోత్సవాలు సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు!

**సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-17 తెలుగు వెలుగు**

సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘం డెబ్బై ఒకటవ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా రైతులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో పిఎసిఎస్ సంఘం అధ్యక్షులు శ్రీగిరి శ్రీనివాస్ పాల్గొని, ఈ సందర్భంగా మాట్లాడుతూ సహకార సంఘాలు అభివృద్ధి చెందితేనే ఇందులోని సభ్యులు అభివృద్ధి చెందుతారని, సహకార సంఘం సభ్యులకు ఉపయోగపడే ఎలాంటి వ్యాపారాలు అయినా చేయవచ్చునని అన్నారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ రిజిస్ట్రార్ యన్. వెంకటేశ్వర్లు, కోపరేటివ్ ఫ్యాకల్టీ వెంకటేశ్వర్లు, సంఘం పాలక వర్గ సభ్యులు పన్నాల రాములు, కూకట్ల ఓదెలు, పోచమల్లమ్మ, గెల్లు పద్మ, సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పల తిరుమల,సంఘ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు..




# సారధి చైర్ పర్సన్ గా ఎన్నిక పై కళా కారుల హర్షం

**వేములవాడ తెలుగు వెలుగు**

ఆదివారం కళా కారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశం లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ కళా కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి సేవరత్న అవార్డు గ్రహిత యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్ పర్సన్ గా దివంగత ప్రజా గాయకుడు గద్దర్ కుమార్తె గుమ్మడి. వి. వెన్నలక్కను ప్రభుత్వం నియమించడం పై ఉద్యమ కళా కారులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన చైతన్యం కల్పించడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని గర్వంగా చాటేందుకు కృషి చేస్తారాని కోరుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత తీసుకున్న నిర్ణయం ను కళా కారులు అందరూ స్వాగతీస్తున్నాం అని అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి వర్యులు కళా కారులు కు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ కోరుతూ ఉద్యమ కళా కారులకు గుర్తింపు కార్డులను అందజేయాలని కోరుతూఅర్హులైన కోరుతూ ఉద్యమ కళా కారులను సారధి లో 1000 మంది కళా కారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్యమ వృద్ధ కళా కారులను గుర్తించి నెలకు 20 వేల గౌరవ వేతనం చెల్లించాలని ఇవ్వగలరని కోరుతూ తెలంగాణ ఉద్యమ కళా కారుల సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి 10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని అలాగే ఇందిరామ్మా ఇండ్లు లో 10 శాతము ఉద్యమ కళా కారులను ఆడుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ను కళాకారులూ కోరుతున్నాము ఈ కార్యక్రమంలో నేరెళ్ల తిరుమల గౌడ్ బొజ్జ కనకయ్య బొడ్డు రాములు వారాల దేవయ్య మానువాడ లక్ష్మీనారాయణ బుర్రి శంకరయ్య సావనపల్లి శ్రీనివాస్ కనపర్తి హన్మాండ్లు చిలుముల రమేష్ చారి దొంగరి లక్ష్మీరాజం మొగులోజు లక్ష్మీరాజం ఆడెపు చందు మారుపాక శంకర్ గుమ్మడి రాజేశం గౌడ్ మిద్దె వినీత్ అన్నార హరీష్ వెదిరే రవి మామిళ్ళ సత్తయ్య బొడ్డు నారాయణ కళాకారులు పాల్గొన్నారు



## శరద్ పవార్ బ్యాగులు తనిఖీ చేసిన

# ఎన్నికల అధికారులు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రవర్తనా నియమావళిని అధికారులు అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ బ్యాగులను, ఆయన ప్రయాణించిన హెలికాప్టర్‌ను ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. ఆదివారం ఉదయం పూణె జిల్లాలోని బారామతి హెలిప్యాడ్ వద్ద ఈ సంఘటన జరిగింది. షోలాపూర్‌లో ఎన్నికల ర్యాలీకి హాజరయ్యేందుకు హెలికాప్టర్‌లో శరద్ పవార్ ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆ హెలికాప్టర్‌తోపాటు ఆయన బ్యాగులను ఎన్నికల అధికారులు చెక్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, తొలుత ప్రతిపక్ష నేతల బ్యాగులను ఎన్నికల అధికారులు చెక్ చేయడంపై ఎంవీఏ కూటమి నేతలు విమర్శించారు. తన బ్యాగులను తనిఖీ చేయడంపై ఉద్ధవ్ ఠాక్రే మండిపడ్డారు. ప్రధాని మోదీ, అమిత్ షా, సీఎం షిండే, డిప్యూటీ సీఎంలు ఫడ్నవీస్, అజిత్ పవార్ బ్యాగులను చెక్ చేయరా? అని ప్రశ్నించారు.మరోవైపు సీఎం షిండే, ఫడ్నవీస్, అజిత్ పవార్‌తో పాటు కేంద్ర మంత్రి అమిత్ షా బ్యాగులను కూడా ఈసీ అధికారులు ఆ తర్వాత తనిఖీ చేశారు. శనివారం రాహుల్ గాంధీ బ్యాగులు, అంతకు ముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బ్యాగులను కూడా అధికారులు చెక్ చేశారు. నవంబర్ 20న మహారాష్ట్రలో పోలింగ్ జరుగనున్నది. 23న జార్ఖండ్ తో సహా కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.



## మరో రూట్‌లో పట్టాలెక్కనున్న అమృత్ భారత్ రైలు..

# పరుగులు తీసేది ఎప్పుడంటే..?

**తెలుగు వెలుగు ప్రతినిధి**

దేశ రవాణా వ్యవస్థలో భారతీయ రైల్వేశాఖ కీలకపాత్ర పోషిస్తున్నది. ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని రైల్వేశాఖ సరికొత్త రైళ్లను ప్రవేశపెడుతున్నది. వందే భారత్ తర్వాత కొత్తగా అమృత్ భారత్ రైళ్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా రాజస్థాన్‌లో తొలి అమృత్ భారత్ రైలును ప్రారంభించబోతున్నది. అజ్మీర్ నుంచి జైపూర్ మీదుగా రాంచీకి నడవనున్నది. సమాచారం మేరకు ఈ అమృత్ భారత్ రైలు ఈ ఏడాది చివరి నాటికి రాజస్థాన్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నది. వందే భారత్ తర్వాత రైల్వేశాఖ అమృత్ భారత్‌ని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. తొలి దశలో 26 రూట్లలో అమృత్ భారత్ రైళ్లను నడిపేందుకు ప్రణాళిక రూపొందించినట్లుగా రైల్వే బోర్డు అధికారవర్గాలు పేర్కొన్నాయి.

రాజస్థాన్‌లో అమృత్ భారత్ రైలు నడపనుండడం ఇదే తొలిసారి. జోధ్‌పూర్ నుంచి గోరఖ్‌పూర్, అజ్మీర్ నుంచి జైపూర్ మీదుగా రాంచీ మధ్య ఈ రైలును నడిపేందుకు రైల్వేశాఖ ఏర్పాట్లు చేసింది. ప్రస్తుతం రైల్వే రూట్, షెడ్యూల్‌పై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఆ తర్వాత రైలును ప్రారంభించనున్నారు. అయితే, రైలును ప్రారంభించే తేదీ ఇప్పటికీ ఖరారు కాకపోయినప్పటికీ.. అమృత్ భారత్ రైలును ప్రధాని నరేంద్రమోదీ జెండా ఊపి ప్రారంభించనున్నారు. ఈ రైలు సన్నాహాలకు సంబంధించి రైల్వే బోర్డు జోనల్ రైల్వేలతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తోంది. గతేడాది ప్రారంభంలో న్యూఢిల్లీలోని ఆనంద్ విహార్ టెర్మినల్ రైల్వేస్టేషన్ నుంచి దర్భంగా జంక్షన్ వరకు రైలును ప్రారంభించారు. ఆ తర్వాత పలు మార్గాల్లోనూ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును భారతీయ రైల్వేశాఖ అందుబాటులోకి తీసుకువచ్చింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ నుంచి రాంచీ (జైపూర్ ద్వారా) మార్గంలో నడిచే ఈ రైలు పూర్తిగా నాన్ ఏసీ. ఇందులో లింక్ హాఫ్‌మన్ బుష్ ర్యాక్(%హాఎదీ%) బోగీలను ఉపయోగించనున్నది.




# ఆరోగ్య సమాజాభివృద్ధికి తోడ్పడాలి!

## - అయ్యప్ప ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం

## - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-17తెలుగు వెలుగు**

ఆరోగ్య సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమిష్టిగా ముందుకు పోవాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా పటిష్టంగా ఉంటేనే ఆరోగ్య సమాజాన్ని నిర్మించవచ్చు నని అన్నారు. క్రీడా రంగాన్ని పాఠ్యాంశంగా గుర్తించి ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు దీంతో విద్యార్థి దశ నుంచే వ్యాయామం పట్ల విద్యార్థులను ఆసక్తి పెంచుకునే అవకాశం తోపాటు పటిష్టంగా ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వాకర్స్ ను కోరారు. తాను ఎన్నికైతే వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకొని తనకు మద్దతు తెలపాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులోని అయ్యప్ప ఆలయ అభివృద్ధికి ఒక లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అనంతరం విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ బుచ్చిరెడ్డి మాజీ ఎంపిటిసి సూర శ్యామ్ స్థానిక కౌన్సిలర్ గొట్టం లక్ష్మీ లను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు తెలిపాలని కోరారు. వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, అయ్యప్ప ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, సాయిరి మహేందర్, గొట్టం మహేష్, కందుకూరి ప్రకాష్ రావు, కానిపర్తి తిరుపతిరావు, మునీందర్, అమిరిశెట్టి తిరుపతి, పెగడ పరుశురాం, వేముల కిరణ్, కాసర్ల మధుసూదన్ రెడ్డి, పిడుగు పోచాలు, గరిగే శ్రీనివాస్, లెక్కల గంగాధర్, తొర్రికొండ తిరుపతి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# కైలాష్ నిష్క్రమణ తర్వాత.. ఆప్‌లో చేరిన బీజేపీ మాజీ ఎమ్మెల్యే అనిల్

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే కైలాష్ గహ్లోత్ ఆప్‌కు రాజీనామా చేసిన తర్వాత ఈ సంఘటన జరిగింది. అనిల్ ఝా ఆప్‌లో చేరడాన్ని కేజ్రీవాల్ స్వాగతించారు. ఢిల్లీలోని పూర్వాంచల్ వర్గానికి చెందిన అతిపెద్ద నాయకులలో ఆయన ఒకరని కొనియాడారు. ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందిన ఆ వర్గం ప్రజలు విద్య, ఉపాధి కోసం ఢిల్లీకి వస్తారని తెలిపారు. అయితే గత కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఆ వర్గం ప్రజలను పట్టించుకోలేదని విమర్శించారు. తాను సీఎం అయ్యాక వారి జీవన పరిస్థితులు, కాలనీలను మెరుగుపరచడానికి అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు.కాగా, నార్త్ వెస్ట్ ఢిల్లీలోని కిరారీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండుసార్లు బీజేపీ ఎమ్మెల్యేగా గెలిచిన అనిల్ ఝా, ఆ పార్టీ విధానాల పట్ల విసుగు చెందినట్లు తెలిపారు. అందుకే బీజేపీని వీడి ఆప్‌లో చేరినట్లు చెప్పారు. ఢిల్లీలోని పూర్వాంచల్ సంఘం కోసం పనిచేసిన వ్యక్తి అరవింద్ కేజ్రీవాల్ అని ప్రశంసించారు. ఆయన ప్రభుత్వం హయాంలో ప్రతి ఇంటికి తాగునీరు చేరిందని ఝా అన్నారు. ఢిల్లీ బీజేపీలోని కొందరు నేతలను చెడిన కుమారులుగా అభివర్ణించారు. ముసలి తండ్రి మాదిరిగా వ్యవహరిస్తున్న కేంద్ర బీజేపీ వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు.

# మణిపూర్‌లో బీరెన్ సింగ్ ప్రభుత్వానికి షాక్..

మొదటిపేజీ తరువాయి

'బీరెన్ సింగ్ నేతృత్వంలోని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షోభాన్ని పరిష్కరించడంలో, సాధారణ స్థితిని పునరుద్ధరించడంలో పూర్తిగా విఫలమైందని మేం గట్టిగా భావిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలో బీరెన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి తక్షణమే అమలులోకి వచ్చేలా మద్దతును ఉపసంహరించుకోవాలని నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ) నిర్ణయించింది' అని అందులో పేర్కొంది.కాగా, మణిపూర్‌లో ఏడాదిపైగా మైతీ, కుకీ జాతుల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. వందల సంఖ్యలో మరణించగా వేల సంఖ్యలో నిరాశ్రయులయ్యారు. తాజాగా మైతీ వర్గానికి చెందిన మహిళలు, పిల్లలతో సహా ఆరుగురిని కిడ్నాప్ చేసిన కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్య చేశారు. ఈ నేపథ్యంలో మైతీ వర్గం ప్రజలు భారీ నిరసన చేపట్టారు. సీఎం బీరెన్ సింగ్ నివాసంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై ఆందోళనకారులు దాడులు చేశారు.మరోవైపు మణిపూర్‌లో తాజా హింస నేపథ్యంలో సంక్షోభం తీవ్రమవుతున్నది. దీంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారాన్ని రద్దు చేసుకున్నారు. ఆదివారం ఢిల్లీలో సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. మణిపూర్‌లో శాంతి భద్రతలను సమీక్షించారు. సోమవారం కూడా హోం మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారులతో అమిత్ షా మరోసారి సమావేశమవుతారు.

# ఢిల్లీ ఆప్ ప్రభుత్వంలో కలకలం...

మొదటిపేజీ తరువాయి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఢిల్లీ రవాణా శాఖ మంత్రి కైలాస్ గెహ్లాట్ సొంత ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఇవాళ ఆయన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆప్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ప్రజాసంక్షేమం బాట నుంచి దారితప్పిందని ఆరోపిస్తూ, ఇకపై మంత్రిగా కొనసాగలేనంటూ కైలాస్ గెహ్లాట్ రాజీనామా ప్రకటన చేశారు. అంతేకాదు, పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించారు.వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... ఆప్ పై ఈ పరిణామం ప్రభావం చూపనుంది. కైలాస్ గెహ్లాట్ ఇవాళ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ కు లేఖ రాశారు. కేజ్రీవాల్ సీఎంగా ఉన్నప్పుడు నివాసం ఉన్న భవనానికి రూ.45 కోట్లతో పునరుద్ధరణ పనులు అవసరమా అని తన లేఖలో ప్రశ్నించారు. ఆమ్ ఆద్మీ పార్టీకి ఇవాళ ఎన్నో సవాళ్లు ఎదురవుతున్నాయని, ఈ సవాళ్లు బయటి నుంచి కాదని, పార్టీలోనే అని స్పష్టం చేశారు. ప్రజల పట్ల మన నిబద్ధతను రాజకీయ ప్రయోజనాలు తొక్కేస్తున్నాయి... ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడంలేదు అంటూ కైలాస్ గెహ్లాట్ తన లేఖలో విమర్శనాస్త్రాలు సంధించారు.

## కిషన్ రెడ్డి మూసీ నిద్ర

# ఫొటోషూట్ కోసమే

- అధికార కాంగ్రెస్... విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మూసీ వార్
- మూసీ నిద్ర చేపట్టిన బీజేపీ నేతలు
- ఓ బస్తీలో కిషన్ రెడ్డి మూసీ నిద్ర
- ఒక్క రోజు నిద్రతో ఏం సాధించారన్న మహేశ్ కుమార్ గౌడ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణలో అధికార కాంగ్రెస్... విపక్ష బీజేపీ, బీఆర్ఎస్ మధ్య మూసీ వార్ జరుగుతున్న సంగతి తెలిసిందే. మూసీ సుందరీకరణ, మూసీ ప్రక్షాళన పేరిట రేవంత్ సర్కారు భారీ ప్రాజెక్టు చేపట్టగా... తీవ్రస్థాయిలో విమర్శలు, ఆరోపణలు చేస్తున్న బీజేపీ నేతలు మూసీ నిద్ర పేరిట కార్యాచరణకు తెరలేపారు.కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి కూడా మూసీ పరీవాహక ప్రాంతంలోని ఓ బస్తీలో మూసీ నిద్ర చేపట్టారు. దీనిపై తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మూసీ ప్రాజెక్టును ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. కిషన్ రెడ్డి మూసీ నిద్ర ఫొటోషూట్ కోసమేనని విమర్శించారు.ఒక్క రోజు నిద్ర చేసి ఏం సాధించారని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలలు ఉంటే అక్కడి ప్రజల అవస్థలు తెలుస్తాయని అన్నారు. మూసీ నది పక్కన 3 నెలలు బస చేయాలని సవాల్ చేస్తున్నామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తాను కూడా 3 నెలలు మూసీ పక్కనే బస చేస్తానని తెలిపారు. మూసీ ప్రజలు అనారోగ్యాల పాలవుతుండడం విపక్ష నేతలకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో గ్రాఫ్ పడిపోయినప్పుడు మాత్రమే కిషన్ రెడ్డి బయటికి వస్తారని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ను కాపాడేందుకు కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.



# ఘణంగా తుమ్మనపల్లి పిఏసిఎస్ చెర్మెన్ కౌర్ సుగుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు.

## హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి శ్రీ వొడితల ప్రణవ్..

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17)

కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచి మనసున్న మనిషి మృదు స్వాభావి సేవ భావం కలిగి ఉన్న వ్యక్తి రైతు పక్షపాతి వొడితల ప్రణవ్ కి అత్యంత సన్నిహితుడు అయిన తుమ్మనపల్లి పి ఎ సి ఎస్ చెర్మెన్ కౌర్ సుగుణాకర్ జన్మదిన వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు..కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్ సందమల్ల బాబు,యాళ్ళ రాజేశ్వర రెడ్డి,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిడిదొడ్డి రాజు,కో-కోఆర్డినేటర్ వాసాల శ్రీనివాస్ గంటా కిరణ్, రెడ్డి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నరు..



# అన్నపురెడ్డిపల్లి లో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు అంతా సిద్ధం.....

## నలుగురు రాష్ట్ర మంత్రులు రాక...

## 900 కు పైగా ప్రదర్శనలు.....

అన్నపరెడ్డిపల్లి నవంబర్ 17 (తెలుగు వెలుగు ప్రతినిధి)

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల అన్నపురెడ్డిపల్లి వేదికగా విద్యార్థులలో శాస్త్రీయ అవగాహనకు అవకాశం. ప్రదర్శన స్థలానికి విక్రమ్ అంబాలా సారాభాయి వేదికగా నామకరణం.జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనకు అన్నపురెడ్డిపల్లి వేదిక అయింది. జిల్లాస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శిని కి అంతా సిద్ధం చేసినట్లు జిల్లా విద్యాధికారి యం.వెంకటేశ్వరాచారి తెలిపారు.ఈ ప్రదర్శనకు జిల్లావ్యాప్తంగా 780 కు పైగా ప్రదర్శనలు రానున్నాయి. 17 రాత్రికే ప్రదర్శనలన్నీ చేరుకుంటాయి. ప్రదర్శన ప్రారంబోత్సవానికి పార్లమెంట్ సభ్యులు రామసాయం రఘురాం రెడ్డి , శాసనసభ్యులు జారే. ఆదినారాయణ ,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐఏఎస్, మరియు డిఇఓ లతో పాటు జిల్లా స్థాయి ఆదికారులు వివిధ శాఖలలో నామినేటెడ్ సభ్యులు రానున్నారు. 18,19,20 తేదీలలో జరిగే ఈ ప్రదర్శన 18 వ తేదీ ఉదయం 8.గంటలకల్లా ప్రదర్శనలు సిద్ధమవుతాయి. 7 అంశాలలో జూనియర్, సీనియర్ విభాగాలలో ఈ ప్రదర్శనకు అవకాశం కల్పించారు. ఐ.టి.డి.ఎ పరిధిలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ప్రదర్శనలను విద్యార్థులు తీసుకువస్తారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. ప్రాంగణానికి ప్రఖ్యాత శాస్త్రవేత్త విక్రమ్ అంబాలా సారాబాయి వేదికగా నామకరణం చేశారు. 18,19 తేదీన ప్రదర్శించిన ప్రదర్శనలలో ప్రధమ,ద్వితీయ ,తృతీమ స్థానాలను ఎంపిక చేస్తారు.19 వ తేదీన పేరొందిన వివిధ శాస్త్రవేత్తలతో సదస్సులు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడమేకాకుండా ప్రదర్శనను తీసుకువచ్చిన ప్రతీవిద్యార్థి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించి తన ప్రదర్శనను వివరించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు ప్రత్యేకంగా జిల్లాకు ఎంపికైన ఇన్స్పైయిర్ ఎగ్జిబిట్లను కూడా ప్రదర్శించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేయనున్నారు. ప్రధమస్థాయిలో నిలిచిన ప్రదర్శనలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు.19వ తేదీ రాత్రి జిల్లా అధికారులు, నియోజకవర్గంలోని మండల అధికారులతో ప్రత్యేక కార్నివాల్నిను నిర్వహిస్తున్నారు.20 వ తేదీన ముగింపు కార్యక్రమం, విజేతలకు బహుమతులు ఉంటాయి. ముగింపు కార్యక్రమంలో విశిష్ట అతిధులు పాల్గొంటారు. మొత్తంగా రేపటి నుండి 3 రోజులపాటు అన్నపురెడ్డిపల్లి భావి శాస్త్రవేత్తలతో సందడి చేయనున్నది.




# తెలంగాణకు ఒక్కరు కాదు ఇద్దరు సీఎంలు కేంద్రమంత్రి బండి సంజయ్

తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 17

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ పార్టీ రెండూ కలిసి నాటకాలు చేస్తున్నా యని,కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాళేశ్వరం కుంభకోణం, ఫోన్ ట్యాపిం గ్, ధరణి కుంభకోణాల్లో బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ చెప్పిం దని బండి సంజయ్ గుర్తుచేశారు.అంతేకాకుండా దీపావళికి ముందే తెలంగాణలో బాంబులు పేలుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన గుర్తుచేశారు.దీపావళి పండగ పోయి త్వరలోనే సంక్రాంతి పండగ కూడా రాబోతోంది, కానీ కాంగ్రెస్ నేతలు చేసిందేమీ లేదన్నారు. బీఆర్ఎస్ నేతల గురించి అన్ని మాటలు చెప్పిన కాంగ్రెస్ నేతలు, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడం లేదన్నారు.బీఆర్ఎస్ నేతలు ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ హై కమాండ్ ను కలవడంతోనే ఈ కుంభకోణాలు అన్నీ ఏమైపోయాయో ఏమోనని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యం గ్యాస్త్రాలు సంధించారు.తెలంగాణలో ప్రస్తుతం ఇద్దరు సీఎంలు ఉన్నారని.. వారిలో ఒకరు రేవంత్ రెడ్డి కాగా మరొకరు కేటీఆర్ అని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. కేటీఆర్ నటన చూసి జనం నవ్వుకుంటు న్నారని అన్నారు.



# ఘనంగా కెప్టెన్ జన్మదిన వేడుకలు నిర్వహించిన

## బిఆర్ఎస్ మండల నాయకులు.

## మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్...

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17)

మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ అధ్యక్షతన ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద ఆదివారం,కెప్టెన్ లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ...నాడు దేశం కోసం మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరగని పోరాటం చేసి కెసిఆర్ కి అండగా ఉంటూ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన నాయకుడు మన కెప్టెన్ సాబ్ నిండు నూరేళ్లు జీవించాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా మండల పార్టీ పక్షాన కోరుకుంటున్నట్లు తెలిపారు....కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్,మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగేడ మహేందర్,రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండలం అధ్యక్షులు గుండేటి సతీష్ నేత ,ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్,మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్ ,సీనియర్ నాయకులు వేముల సమ్మయ్య,ఐలయ్య, కమలాకర్ రావు, రాజేశ్వర్ రావు,హింగే భాస్కర్, రవీందర్ రెడ్డి, రాజ్ కుమార్, యూత్ నాయకులు పాటి భగవాన్ గౌడ్, సందేళ్ల నరేష్, మహిళా నాయకులు మేరీ భాగ్య, కమల, తదితరులు పాల్గొన్నారు.




# పీసీసీ అధ్యక్షుడి హొదాలో మహేష్ కుమార్ గౌడ్

## -శాలువాతో ఘనంగా సన్మానిస్తున్న స్నేహితుడు పోలినేని లింగారావు

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 18)

విద్యార్థి దశలోనే విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసేందుకు ఒక్కటైనా ఇద్దరు స్నేహితులు..ఇప్పుడు అందులో ఒకరు కాంగ్రెస్ పార్టీలో పీసీసీ అధ్యక్షుడిగా నియమితులై మొట్టమొదటిసారిగా వరంగల్ నగరానికి విచ్చేసిన మహేష్ కుమార్ గౌడ్ ను చిన్ననాటి స్నేహితుడు మొగుళ్ళపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్..కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు మర్యాదపూర్వకంగా కలిసి..శాలువాతో ఘనంగా సత్కరించి..స్నేహితుడు మహేష్ కుమార్ గౌడ్ తో తన చిన్ననాటి మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్..పోలినేని లింగారావుల మధ్య ఆత్మీయ సంభాషణ జరిగింది.



# ర్యాగింగ్ బాధ్యులపై చర్యలు

## ఖమ్మం ఘటనపై మంత్రి దామోదర రాజ నర్సింహ ఆగ్రహంబాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

## ర్యాగింగ్ పేరిట భవిష్యత్ పాడుచేసుకోవద్దని విద్యార్థులకు సూచన

హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ ఘటనలపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థికి గుండు కొట్టించిన ఘటనపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అన్ని కాలేజీల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇందుకు పోలీస్ డిపార్ట్మెంట్ సహకారం తీసుకోవాలన్నారు. ర్యాగింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం పడకుండా చూడాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు.తమ జూనియర్లతో సీనియర్ స్టూడెంట్స్ ఫ్రెండ్లీగా ఉండాలి తప్పితే, ర్యాగింగ్ పేరిట వారిని భయాందోళనకు గురి చేయొద్దన్నారు.



# నవంబర్ 19 న హన్మకొండ ఆర్ట్స్-సైన్స్ కాలేజీల ప్రజా పాలన విజయోత్సవ సభ

## మహిళా సాధికారతకు మరింత ఊతమిచ్చేలా హన్మకొండ సభ

(తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )

మహిళా సాధికారత థీమ్ తో విజయోత్సవ సభవిజయోత్సవ సభ వేదికగా మహిళా సాధికారతకు వినూత్న పథకాలునూతన పథకాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సమీక్షా సమావేశంనూతన పథకాల విధి విధానాలు, సభ ప్రాంగణంలో సెర్ప్ ఆద్వర్యంలో స్టాల్ల ఏర్పాటు, సభ ఏర్పాట్లను సమీక్షించిన మంత్రి సీతక్క హజరైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ది శాఖ కార్యదర్శి డీ ఎస్ లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీమంత్రి సీతక్కకోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగ్రామీణ మహిళలను పారిశ్రామిక వెత్తలుగా తీర్చిదిద్దేలా కార్యాచరణవిజయోత్సవ సభ వేదికగా మహిళల ఆర్దిక బలోపేతం కోసం సరికొత్త పథకాలు22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి సీఎం శంకుస్థాపనమహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్లు కేటాయించనున్న ప్రభుత్వం దేశ చరిత్రలో మహిళా సంఘాలకు తొలిసారిగా విద్యుత్ ప్లాంట్లు మహిళా సంఘాల సభ్యులకు భీమా సౌకర్యంట్రాన్స్ జెండర్ల కోసం జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక క్లినిక్ ల ఏర్పాటు



# మంత్రి తుమ్మల ని మర్యాదపూర్వకంగా కలిసిన

## అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

## వనమా గాంధీ మరియు మండల రైతులు....

అన్నపురెడ్డిపల్లి :నవంబర్ 17 (తెలుగు వెలుగు ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ లో సాగు భూములు పోగొట్టుకున్న అన్నపురెడ్డిపల్లి మండల రైతులకు 12 కోట్ల పైన చిల్లర నష్టపరిహారం రావాల్సి ఉంది. ఇంకా రాకపోవడంతో భూమిని సాగు చేసుకోలేక, నష్టపరిహారం రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు, పరిష్కారం కోసం అన్నపురెడ్డిపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ , మన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు వద్దకు రైతులతో వెళ్లి సమస్య గురించి పూర్తిగా వివరించి వినతి పత్రం అందించడం జరిగింది. త్వరలోనే ఈ సమస్యకి పరిష్కారం చేస్తామని, మండల అధ్యక్షులు వనమా గాంధీ కి చెప్పడం జరిగింది.. వీరితో పాటు యాదల వెంకన్న, ఇస్లావత్ మనోజ్,పలాగని నాగేశ్వరావు,బానోత్ భాను చందర్, లాకావత్ చేన్నారావు పాల్గొన్నారు..



# నాందేడ్ ఎంపీ స్వర్గీయ వసంతరావు చావన్ చిత్రపటానికి నివాళులర్పించిన

## సీఎం రేవంత్ రెడ్డి..

## కార్యక్రమంలో పాల్గొన్న నీలం మధు

తెలుగు వెలుగు ప్రతినిధి

తెలుగు వెలుగు ప్రతినిధి భవాని రమేష్ పటాన్చెరు 2024 నవంబర్ 17

ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన నాందేడ్ ఎంపీ వసంత్ రావు చావన్ చిత్రపటానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాయగవ్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జూపల్లి కృష్ణారావు,జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, %ఙవీ=జు×మా% బోర్డు వైస్ చైర్మన్ మహ్మద్ ఫహీమోద్దీన్ ఖురేషి మరియు స్థానిక నాయకులతో కలిసి వసంతరావు చావన్ నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించారు.నాందేడ్ లోక్ సభతో పాటు నయగావ్ నియోజకవర్గంలో ఓటమెరుగని నేతగా ప్రజా పక్షపాతిగా అభివృద్ధి ప్రదాతగా అత్యుత్తమ సేవలందించి అభివృద్ధి బాటలో పయనింపచేసిన వసంత్రావు చావాన్ ఆశయాలను నాందేడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వసంతరావు చవాన్ వారసుడు రవీంద్ర చవాన్, నాయగావ్ అసెంబ్లీ అభ్యర్థి మీనల్ పాటిల్ కొనసాగించాలని సీఎం సూచించారు.మహారాష్ట్ర ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని సీఎం ధీమా వ్యక్తం చేశారు.



# 56/1984 తరహా ఆర్డినెన్సును కేంద్రం జారి చేయాలి సిహెచ్ బస్వరాజ్

**రజకుల ఎస్సీ అంశంపై అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు మాట్లాడాలి:గోపి రజక**

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 17)

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/ 1984 ఆర్డినెన్సును అధ్యాయనం చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మిగతా 11 రాష్ట్రాలను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా ఆర్డినెన్సు జారీ చేసి దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేస్తున్న ధోబీలకు ఎస్సీ రిజర్వేషన్ అవకాశాన్ని కల్పించాలని గోపి రజక కోరారు. సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సి.యాదయ్య గౌరెకల్,ఆందోల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిహెచ్.బస్వరాజ్,మండల అధ్యక్షురాలు సిహెచ్.పుష్పలత అధ్యక్షతన,ఆదివారం ఏర్పాటు చేసిన మండల ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ బస్వరాజ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమార్,సిహెచ్.అశోక్ హాజరయ్యారు.ఈసందర్భంగా సిహెచ్ బస్వరాజ్ మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో టీడీపీ పార్టీ నారా లోకేష్ యువగళం పాదయాత్రలో టీడీపీ ప్రభుత్వం వస్తే ఎస్సీ జాబితాలో చేర్చుతామని,తెలంగాణ బీజేపీ పార్టీ 2018 మ్యానిఫెస్టోలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఎస్సీ జాబితాలో చేర్చుతామని అన్నారు కానీ బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో రజకుల ఎస్సీ అంశాన్ని ఎందుకు లేవనెత్తడం లేదో,ఎస్సీ అంశంపై 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో మాట్లాడిన రేవంత్ రెడ్డి ఎందుకు ఆ దిశగా అడుగులు వేయడం లేదో రజక కులస్తులకు మూడు పార్టీలు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు.సమావేశానికి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.సాయి,సిహెచ్.పర్వరాజ్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు



# వికారాబాద్ జిల్లాలో లంబాడి తండాలపై జరిగిన దాడిలను ఖండిస్తూ మద్దతుగా నిరసన కార్యక్రమం పాల్గొన్న

**ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్...**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని, రుద్రాల మండలంలోని లంబాడి తండాలైన లగేచర్ల గ్రామ గిరిజన లంబాడ రైతులను వేధించడం, అరెస్టు చేయడం,జైలుకు తరలించడం, మహిళలపై దౌర్జన్యం చేయడం,తదితర సంఘటనపై నిరసన వ్యక్తం చేస్తూ, ఈరోజు ఉదయము 11:30 కు ఉట్నూర్ ఐబి లోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ మాట్లాడుతూ లంబాడీ గిరిజనులను వేధించడం మానుకోవాలని, ఫార్మాసిటీ ఏర్పాట్లు రద్దు చేసుకోవాలని, గిరిజన లంబాడి భూములను తీసుకునే ఆలోచన విరమించుకోవాలని,జైల్లో పెట్టినటువంటి గిరిజనులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వికారాబాద్ జిల్లా కలెక్టర్ నాపైన దాడి జరగలేదని పేర్కొన్న, ప్రభుత్వం గిరిజన రైతులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం మానుకోవాలని, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు భారత్ చవాన్ పేర్కొన్నారు. గిరిజనులను వేధింపులు చేసే చర్యలను మానుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జైల్లో పెట్టిన వారిని వెంటనే బేసరత్తుగా విడుదల చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు దశల వారిగా చేపడతామని ఆయన పేర్కొన్నారు. రేపు అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గారికి మెమోరెడం సమర్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇట్టి నల్ల బ్యాడ్జీల నిరసన.కార్యక్రమంలో లంబాడి జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ జగన్ నాయక్ అడ్వకేట్, బానోత్ రామారావు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర నాయకులు రాథోడ్ నారాయణ, గుగ్లావత్ శ్రీరామ్ నాయక్, నేతావత్ రాందాస్ నాయక్, టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాథోడ్ గణేష్,జిల్లా అధ్యక్షులు జాదవ్ రవి,దినేష్, జాదవ్ మధుకర్, పవర్ గంగారాం నాయక్, ఆడే దిగంబర్ భజనకరి, జె నారాయణ, జి అజయ్, జి నాను, ఆర్ రవీందర్, నూర్ సింగ్, ప్రకాష్, దత్తారాం, లాల్ సింగ్,జాదవ్ వసంత్ జాదవ్ శ్రీకాంత్, ఆర్ నగేష్, జీ నాను, సిహెచ్ సంతోష్,ఏ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్ ఓ సి చెక్కును అందచేసిన

**టీజీ ఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )

సదాశివపేట ఆరో వార్డు సిద్దాపూర్ శ్రీ కృష్ణ నగర్ కాలనీ పేద కుటుంబానికి చెందిన కిర్పాల్ సింగ్ దంపతుల కుమారుడి గుండె సర్జరీ నిమిత్తం చికిత్సకు డబ్బులు లేకపోవడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్ ఓ సి చెక్కును టీజీ ఐఐసి చైర్ పర్సన్ గౌరవ శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారి చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ వార్డ్ కౌన్సిలర్ గుండు రవి లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్ పాల్గొనడం జరిగింది



# సదాశివపేట ఆరో వార్డు సిద్దాపురంలో ఘనంగా సదర్ సమ్మేళనం

సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట

పట్టణంలోని శ్రీకృష్ణ నగర్ కాలనీలో శనివారం రాత్రి లడ్డు యాదవ్ ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడూరు రమేష్ బిఆర్ఎస్ నాయకులు నాగుల విజయకుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదర్ సమ్మేళనాని నిర్వహించిన యాదవ సంఘం సోదరులను అభినందించారు. యాదవ సోదరులు పోతులతో చేయించిన నృత్యాలు అందరినీ అలరించాయి. యువకులు తీన్మార్ స్టెప్పులతో పోతులను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో విజయ్ యాదవ్, మంబిగారి ఆంజనేయులు, నాగరాజు,నాసర్,అప్పి, అరుణ్, వాజిద్, గణేష్, షారుక్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.



# వద్యా రాజేష్, తేజావత్ రామోజీ పరామర్శించిన కందాళ ఉపేందర్ రెడ్డి..

తెలుగు వెలుగు ప్రతినిధి

ఇటీవల ప్రమాదానికి గురైన కోక్యతండా బిఆర్ఎస్ నాయకులు రాజేష్ ను మరియు మాజీ సర్పంచ్ మోహన్ కొడుకును మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గారు నేడు రాజేష్ స్వగృహానికి మరియు మాజీ సర్పంచ్ మోహన్ కొడుకును తేజావత్ రామోజీ పరామర్శించారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య,ఆసిఫ్ పాషా మాజీ డిసిసి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ జెడ్పిటిసి వద్యా రామచంద్రనాయక్, జిల్లా నాయకులు మాలేడివెంకన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ,%ంఎ% సెల్ గోపే రాము,బీసీ సెల్ నూకల మల్లయ్య,మక్కపల్లి రామకృష్ణ యాదవ్, మొక్కపల్లి రామకృష్ణ యాదవ్ ,పడిశాల గోపి, గ్రామ శాఖ సైదులు, జగిత్యా నాయక్ , వద్యా రవి,వద్యా వెంకన్న, ఉపేందర్, శ్రీను, దాసరి వెంకన్న,భీముడు, నాగేశ్వరరావు,యాట్రానాగుల వెంకటి,రమేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఏకే ఫౌండేషన్

తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్17

రామచంద్రపురం డివిజన్ అశోక్ నగర్ కాలనీ లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఫిరోజ్ వయసు 29 సంవత్సరాలు గత కొన్ని రోజులతో అనారోగ్యంతో బాధపడుతున్న ఫెరోజ్ కుడి చేయి ఇన్ఫెక్షన్ కావడం వలన చేయి కట్ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఫెరోస్ కుటుంబానికి ఏకే ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖదీర్ తన వంతు వైద్యానికి ఆర్థిక సహాయం మరియు బియ్యం సంచి రేషన్ సామాన్ అందించారు.



# కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..**

తెలుగు వెలుగు ప్రతినిధి

కోనసీమ జిల్లా కోత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో శ్రీ కాకతీయ కమ్మ మహాజన సంఘం అధ్వర్యంలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు ని కమ్మ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు...





# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ నాయకులు....

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని కేజీఆర్ గార్డెన్ లో బీజేపీ సీనియర్ నాయకులు ఒగ్గొజు వెంకటేశ్వర్లు గారి కూతురు కీర్తన వివాహం మణిదీప్ తో జరుగగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల శంకర్ బాబు, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారి, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, బొల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షుడు బోడిగే వెంకటేష్, హరికృష్ణ, బొల్లి రమేష్,శివ హిందూ వాహిని నాయకులు భాస్కర్, బీజేపీ నాయకులు పాల్గొని, నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.





# సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నేత ఖాద్రీ "టీఎస్ యుటిఎఫ్"లో చేరిక.

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17

కరీంనగర్ పట్టణ కేంద్రం లోని స్థానిక వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యక్షతన రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాక సమావేశంలో.. ఎమ్మెల్సీ ఏ.నర్సిరెడ్డి, సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంగయ్య,చావ రవి,కోశాధికారి లక్ష్మారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ సమక్షం లో ఆహ్వానం మేరకు ఎం.ఏ.ఖాద్రీ ఆదివారం "టీఎస్ యుటిఎఫ్"లో చేరిక.ఈసందర్భంగా ఖాద్రీ మాట్లాడుతూ.... ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరంగా ఉద్యమించిన తీరు, చేసిన సేవలను గుర్తించినందున ఆహ్వానం మేరకు టీఎస్ యుటిఎఫ్ సంఘంలో చేరారని అన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లల సమాజం కోసం డిఎస్ సీ 2002 ఉపాధ్యాయులుకు, నోషనల్ ఇంక్రిమెంట్ తోపాటు పాత పెన్షన్ సాధించుటకై "(ప్రత్యేక డీఎస్ సీ పోరాట కమిటీ పెట్టి )"సీ పీ ఎస్ రద్దు కై పలురకాల ఉద్యమాల్లో పాల్గొనడం, డీఏ, ఐ ఆర్, పీఆర్సీ, ఫిట్ మెంట్, వివిధ పెండింగ్ బిల్లులు, జీపీఎఫ్ , టీఎస్జిఎల్ఐ , ఎలక్షన్ల మరుసటి రోజు సెలవు కోసం,ఎస్ సీ ఈ ఆర్ టి అధ్యక్షతలో జరుగు పలు శిక్షణ కార్యక్రమాల్లో సమయం మార్పు , వాయిదా,బడిబాట కార్యక్రమం వాయిదాలకై ,పలు రెమ్యునరేషన్ పెంచుట,చెల్లించుట,కారుణ్య నియామకాల కోసం,ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతుల్లో పారదర్శకత కోసం,ఇన్కంట్యాక్స్ పరిమితి,పీఆర్సీ లో హెచ్ ఆర్ ఏ పెంచాలని, అక్రమ డిప్యుటేషన్ రద్దు కై,పాఠశాలల్లో స్కావెంజర్ నియమాలు, ఉచిత విద్యుత్తుకై, పంచాయతీ కార్యదర్శులు, సమగ్ర శిక్ష లోని ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పదవి విరమణ అనంతరం పొందు అన్ని రకాల ప్రయోజనాలకై నిరంతరంగా శ్రమించానన్నారు....భవిష్యత్తులో రిటైర్డ్ మాజీ సంఘ నాయకులు గడ్డం అశోక్, చీటీ ప్రతాప్ రావు, జిల్లా కమిటీ సభ్యులు ముల్కల కుమార్,ఎస్ కే జావిద్ జి .బబిత, బోడ శ్రీనివాస్,శ్రీనివాస్ నాయక్ ల సహాయంతో..సంఘ నిర్మాణానికి, ఉపాధ్యాయుల హక్కులకోసం కృషి చేస్తానన్నారు..






# కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలి..

**జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించాలి..**

**మానకొండూర్, కరీంనగర్ ఎమ్మెల్యేలు, మేయర్ తో పాటు పలువురు నాయకులకు వెలిచాల సాధన సమితి నేతల వినతి...**

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 )



సుదీర్ఘ కాలం పాటు ఎమ్మెల్సీగా ఎమ్మెల్యేగా మార్క్ ఫెడ్ చైర్మన్ గా పని చేసి ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించిన, కరీంనగర్ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ సీనియర్ నేత దివంగత నాయకుడు వెలిచాల జగపతిరావు పేరును కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు పెట్టాలని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ వై సునీల్ రావు తో పాటు పలువురు ముఖ్య నేతలకు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతి పత్రాలు అందజేశారు. తిమ్మాపూర్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు, కరీంనగర్లో గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుకు వినతి పత్రాలు అందజేశారు. జగపతిరావు అందించిన సేవలకు గానూ మానేరు రివర్ ఫ్రంట్ కు ఆయన పేరు పెట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కరీంనగర్ నగర పరిధిలో జగపతిరావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు.జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, పేదల సంక్షేమం కోసం నిరంతరం పరితపించారని పేర్కొన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారని వివరించారు. మార్క్ ఫెడ్ చైర్మన్ గా రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేశారని, వారి అభ్యున్నతికి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను రూపొందించి అమలు చేసిన ఘనత జగపతి రావుకే దక్కుతుందని పేర్కొన్నారు. జగపతిరావు 1972 నుంచి 1977 వరకు జగిత్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, 1978 నుంచి 1984 వరకు ఎమ్మెల్సీగా, 1989 నుంచి 1994 వరకు కరీంనగర్ ఎమ్మెల్యేగా పనిచేశారని తెలిపారు. జగపతిరావు కాంగ్రెస్ పార్టీ చాలా సీనియర్ నేత, డైనమిక్ లీడర్ అని పేర్కొన్నారు. అనేక బృహత్తరమైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని, కరీంనగర్ ప్రజలు ఆయనను ప్రజాబంధు అని పేరు గడించారని గుర్తు చేశారు. అదేవిధంగా మాజీ మేయర్ డి. శంకర్,మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ షమీ, కాంగ్రెస్ సీనియర్ నేత ఆకారపు భాస్కర్ రెడ్డికి కూడా వెలిచాల సాధన సమితి ప్రతినిధులు వినతిపత్రాలు అందజేశారు. వారు కూడా తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు అమలయ్యేంతవరకు పోరాడుదాం.

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు గుర్రం అచ్చయ్య డిమాండ్.**

తెలుగు వెలుగు ప్రతినిధి

కెసిఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలను చేసింది. 6 గ్యారంటీలు ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు 6 గ్యారంటీలు అమలు చేయలేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య విమర్శించారు. పిండిప్రోలు గ్రామంలో పార్టీ డివిజన్ నాయకుడు పులుగుజు వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ లో గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ అరులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని. వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవనభృతి వెంటనే అమలు చేయాలని. రైతాంగ రుణాలు రద్దు చేసి కొత్త రుణాలు ఇవ్వాలని. అరులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దాన ప్రకారం 4016 ఇవ్వాలని. ఇళ్ల స్థలాలు. ఇండ్లు 10 లక్షలు ఇవ్వాలని. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్గారంటీలు అమలు అయ్యేంతవరకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య. జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు. ఏఐపీకేఎస్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు. ఏఐపీకేఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. అరుణోదయ రాష్ట్ర నాయకుడు ఆరంపల వెంకన్న. మండల నాయకులు మీగడ సత్యం. గోకినపల్లి సరోజన. జయమ్మ. పద్మ. వెంకటమ్మ. నరేష్. నరసయ్య. మాజీ ఎంపీటీసీ తమ్మి వెంకటేశ్వర్లు. సైదులు. వీరబాబు. మల్లయ్య. నరేష్. చిరంజీవి. రామారావు తదితరులు ఇట్లు సోమనపల్లి వెంకటేశ్వర్లు కార్యదర్శి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తిరుమలయపాలెం మండల కమిటీ.




# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**ఖమ్మం జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు..**

తెలుగు వెలుగు ప్రతినిధి

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామానికి చెందిన బోయిన బలరాం- సత్యవతి దంపతుల కుమారుడు వివాహ వేడుకకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు హాజరై నూతన వధూవరులు ఉమా మహేశ్వరరావు- గాయత్రి ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం బిసి సంఘం అధ్యక్షుడు బోయిన రేణుకా రావు నంబూరి నరేష్ తీగ శీను దేగల వేణు తోట రాం బ్రహ్మం కన్న నాగబ్రహ్మం బోయిన రవితేజ బోయిన మధు తేనె ఉపేందర్ ఎన్నబోయిన వీరబ్రహ్మం తీగ గోపాల్ తీగ సాయి బోయిన కిరణ్ తదితరులు పాల్గొన్నారు



# ఏడుపాయలలో ప్రత్యేక దీపాలంకరణ

(తెలుగు వెలుగు ప్రతినిధి),

పాపన్న పేట మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గా మాత ఆలయంలో ఆదివారం సాయంత్రం కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక అలంకరణలో దీపాలంకరణ చేశారు. ఆలయ అర్చకులు దీపాలు వెలిగించారు ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో ఏడుపాయలకు వచ్చి దుర్గామాతను దర్శించుకున్నారు.



# 108 సేవలను బలోపేతం చేస్తున్నాం. మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 'గుండెపోటు రోగిని మధ్యలో వదిలేసి వెళ్లిన 108 డ్రైవర్' సంఘటన పై తక్షణం స్పందించారు. జరిగిన ఘటన పై 108 - %జూా% ఖాలీద్ ను విచారణకు ఆదేశించారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తు లో పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా 108 సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టిందన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ. అత్యవసర పరిస్థితులలో రోగులకు సేవలు అందించే 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. గిరిజన, గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్, పట్టణ ప్రాంతాలలో ఏదైనా అత్యవసర పరిస్థితులలో 108 నెంబర్ కు సమాచారం వచ్చిన వెంటనే మిషన్ ఆఫ్ సేవింగ్ లైవ్స్ లో భాగంగా అత్యల్ప సమయం లో ఘటనాస్థలానికి వేగంగా చేరుకొని ప్రథమ చికిత్స అందిస్తూ దగ్గర లోని ఆసుపత్రికి తరలిస్తారన్నారు . అత్యల్ప సమయంలో ఘటన స్థలానికి వేగంగా చేరుకుని దగ్గరలో ఉన్న ఆస్పత్రికి అంబులెన్స్ ద్వారా తరలించి తక్షణ చికిత్స ను లో వైద్య సేవలు అందేవిధంగా భౌగోళికంగా నెట్వర్క్ ను రూపొందిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

# మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు మోహీద్ పటేల్ ..

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ నవంబర్ 17

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఎంఐఎం పార్టీకి మద్దతుగా నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంఐఎం కుల, మతాలకు అతీతంగా పనిచేస్తుందని, ప్రజలు ఈ ఎన్నికల్లో ఎంఐఎం వైపే చూస్తున్నారని చెప్పారు. మహారాష్ట్రలోని నాందేడ్ దక్షిణ నియోజకవర్గ అభివృద్ధి ఎంఐఎం పార్టీతోనే సాధ్యమవుతుందని మోహీద్ పటేల్ పేర్కొన్నారు. నాందేడ్ దక్షిణ నియోజకవర్గ ప్రజలు ఎంఐఎం అభ్యర్థి సయ్యద్ మోయిన్‌ను గాలిపటం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు .






# తెలంగాణ పథకాలు ఒరిస్సాలో అమలు చేయండి

**సీనియర్‌జర్నలిస్టు ఇస్లాముద్దీన్**

**ఒడిశా ప్రభుత్వం నుంచి పలువురికి ఆదర్శ రత్న' అవార్డుల ప్రదానం**

హైదరాబాద్, నవంబర్?17: తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న హెల్త్?కార్డులు, డబుల్?బెడ్?రూం ఇండ్లు ఇతర సౌకర్యాలను ఒడిశా రాష్ట్ర జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకరావాలని సీనియర్?జర్నలిస్టు డాక్టర్?ఇస్లాముద్దీన్?ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేశ్ పూజారికి సూచించారు. నేషనల్ జర్నలిస్ట్ వెల్ఫేర్ బోర్డు, ఎన్‌జేడబ్ల్యూబీ దూరదర్శన్ కేంద్రం, ఎఐఆర్, రీజనల్ ఔట్‌రీచ్ బోర్డ్, ఫీల్డ్ ఔట్రీచ్ బోర్డ్, అకాడమీ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంయుక్తంగా శనివారం రాత్రి ఒడిశా రాష్ట్రంలోని భువనేశ్వర్?లో నేషనల్ ప్రెస్ డేను పురస్కరించుకుని వివిధ రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులకు 'ఆదర్శ రత్న' అవార్డులతో సత్కరించారు. సత్కారం పొందిన వారిలో తెలంగాణకు చెందిన షేక్?ఇస్లాముద్దీన్ఏపీకి చెందిన వెంకటనరసింగరావుఎక్స్?ప్రెస్ న్యూస్ పర్వీందర్?కుమార్?పాండేజార?ండ్?అబ్జరర్వర్ అరూప్?కుమార్?సాయివిజన్?మ్యాగజైన్, బీహార్ శశికుమార్?డార్క్?స్కై మ్యాగజైన్, గుజరాత్ మదన్?సింగ్?, అమిత్?కుమార్?దూబే ముంబైఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్?ఇస్లాముద్దీన్?మాట్లాడారు. ఒరిస్సా ప్రభుత్వానికి తెలంగాణలో ఏవిధంగానైతే జర్నలిస్టులకు డబుల్?బెడ్?రూంలు, ఇండ్ల స్థలాలు ఇచ్చారో అదే విధంగా ఆ రాష్ట్ర జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమే కాబట్టి, ప్రధానిని కోరి, జర్నలిస్టులకు అక్రిడిటేషన్?లేకుండానే ఇన్సూరెన్స్, ప్రభుత్వ బస్సులో ఫ్రీ జర్నీ సౌకర్యం కల్పించాలని అన్నారు. పెద్ద పత్రికలే కాకుండా చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చే ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసి, పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దేశంలో ఉన్న జర్నలిస్టులను నిర్బంధంలో ఉంచొద్దని కోరారు. వచ్చే జాతీయ పత్రికా దినోత్సవానికి ముందే ఒడిశాలో జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామని ఒడిశా గవర్నర్ రఘుబర్ దాస్ తెలిపారు. వచ్చే ఐదేళ్లలో జార?ండ్ తరహాలో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రెస్ క్లబ్‌లు నిర్మించేలా చూస్తామన్నారు.

# ఖాకీ కాఠిన్యం మాటున కారుణ్యం మఫ్టీలో ఉన్న ఏఎస్ఐ మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ల ఔదార్యం

మహబూబ్ నగర్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి :-

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో గ్రూప్-3 పరీక్ష రాసెందుకు వచ్చిన ఓ విద్యార్థిని పరీక్ష సమయానికి కొన్ని క్షణాలు మాత్రమే ఉండటం తో పరుగులు పెడుతూ కేంద్రం సమీపం లో చేరుకొని .. శక్తి లేక నీరసంతో కేంద్రానికి పది అడుగుల దూరంలో కింద పడబోతుండగా.. ఆపన్న హస్తం లా ముఫ్తిలో ఉన్న స్పెషల్ బ్రాంచ్ %ూూ×% వెంకట్రములు ఆమెను కిందపడకుండా మెరుపువేగంతో కాపాడారు. మరోవైపు పరీక్ష కేంద్ర గేట్లు మూసివేస్తుడం తో ఆమెను కేంద్రం లో పంపించి మహిళా పోలీస్ లతో మంచినీటిని అందించారు.ఇంకో అభ్యర్థిని కూడా ఒక పరీక్ష కేంద్రానికి బదులు ఇంకో పరీక్షా కేంద్రానికి వచ్చి టెన్షన్ పడుతుంటే అది గమనించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య %ఎజ%1369 సకాలంలో పరీక్షా కేంద్రానికి చేర్పించారు.ఒక్క క్షణం ఆలస్యం అయిన ఆ అభ్యర్తులు పరీక్ష రాసే అవకాశం కోల్పోయెవారూ. పరీక్షా కేంద్రం లోపలి వెళ్ళిన ఒక నిమిషం తేడాతో అధికారులు గేట్లు మూసివేయడం జరిగింది. 9.30 గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులను అధికారులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పోలీస్ లు అంటేనే కాఠిన్యం అంటారు.. కాని వారిలో కాఠిన్యం మాటున కరుణ దాగి ఉంటుందని ఈ ఘటన కళ్లకు కట్టింది. వీరి ఇరువురి సేవలు ప్రశంసనీయమైనవి. అభ్యర్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి సహాయ చర్యలు అత్యంత ముఖ్యమైనవి.స్పెషల్ బ్రాంచ్ %ూూ×% వెంకట్రములు మరియు ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య (%ఎజ% 1369) ల ను ప్రశంసించిన జిల్లా ఎస్పీ డి జానకి





## గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి

(మెదక్ జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి)

జిల్లాలో 19 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-3 పరీక్ష.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు,163 బిఎన్ఎస్ఎస్(144సెక్షన్)అమలు.జిల్లాలో పరిధిలో ఉన్న 19 గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించామని అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మెదక్ పట్టణంలోని మరియు మంబోజీపల్లి లోని పలు పరీక్ష కేంద్రలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు.ఎస్పీ వెంట సిబ్బంది ఉన్నారు.





# ఈనెల 24 న యాదవ వన సమారాధన ను జయప్రదం చేయండి

### కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర, జిల్లా అఖిల భారత యాదవ మహాసభ నాయకులు

తెలుగు వెలుగు ప్రతినిధి

ఈనెల 24 ఆదివారం రోజున యాదవుల వన సమారాధన కార్యక్రమం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా జిల్లా అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ శ్రీనివాస్ యాదవ్ , గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ , జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య , జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపు నిచ్చారు . రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా రాష్ట్ర నాయకులు యాదవ వనభోజనాల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు . ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం లో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం లో జరుపుకుంటున్న విదంగా ఈ సంవత్సరం కూడా యాదవ వన సమారాధన కార్యక్రమం ఈ నెల 24 , ఆదివారం నాడు జరుగుతుందని , యుగయుగాల నుండి వనభోజనాల కార్యక్రమం యాదవుల చేత ప్రారంభించబడిందని , ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా , ఎంతమంది అడ్డంకులు చెప్పినప్పటికీ ఈ కార్యక్రమం సజావుగా సాగుతుందని , రాజకీయాల కతీతంగా ప్రాంతాల కతీతంగా ప్రతి యాదవులు తమ కుటుంబాలతో పాల్గొనాలని అన్నారు .



ముఖ్యఅతిధులుగా రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ , జాతీయ కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్ , రమేష్ యాదవ్ , లోకేష్ యాదవ్ వాగదాని పుల్లారావు యాదవ్ , చిన్న%శీ% మల్లేష్ కురుమ , పగడాల మధు తదితరులు పాల్గొంటారని తెలిపారు . ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న , చేతుల నాగేశ్వరరావు , దుబాకుల వెంకటేశ్వర్లు , దుబాకుల శ్రీనివాస్ , బమ్మిడి శ్రీనివాస్ , బండారు ప్రభాకర్ , కన్నబోయిన రవి , బొంతల అశోక్ , మెండెం వెంకటేశ్వర్లు , నన్నే పోయిన పద్మ , బొల్లి కొండలు , తెల్లబోయిన రమణ , కాసు వెంకటేశ్వర్లు , కనకబండి విజయలక్ష్మి , బాతులు సుధాకర్ , జోనబోయిన పాపయ్య , తోడేటి లింగరాజు , మెండెం శ్రీనివాస్ , పగడాల మధు , మారుతి ఎట్టయ్య , బట్టు కోటేశ్వరరావు , పొదిలి సతీష్ , సత్తి వెంకన్న , మారుతి వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు .

## క్రీడలతో ఐక్యతాభావం పెంపు

### కరివేద సదాశయం స్ఫూర్తివంతం

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 17 )

క్రీడల వల్ల ఐక్యత భావాన్ని పెంపొందించడం సాధ్యపడుతుందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలోని ఎస్సారెస్పీ మైదానంలో చింతగుట్ట గ్రామానికి చెందిన దివంగత కరివేద సదాశివరెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతుల ప్రగతికి తోడ్పాటు అందించిన సదాశివరెడ్డి పేరిట క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ముదావహమని పేర్కొన్నారు. రైతుల విషయంలో ఆయన చూపించే శ్రద్ధ, తోడ్పాటు అందరికీ స్ఫూర్తివంతమన్నారు. క్రీడల వల్ల విద్యార్థులు, యువతి యువకుల్లో ఐక్యమత్యాన్ని పెంపొందించవచ్చన్నారు.ముఖ్యంగా క్రికెట్ టోర్నమెంట్ లు యువకుల్లో ఐక్యతను పెంచుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ టోర్నమెంట్లు విరివిగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.అనంతరం ఈ టోర్నమెంట్ విజేత మొగిలిపాలెం జట్టుకు, రన్నరప్ తురకల మద్దికుంట జట్టుకు ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కప్పుతోపాటు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపగాని బస్వయ్య, మాజీ మండలాధ్యక్షుడు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, హుజరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి పార్టీ నాయకులు కీసర సంపతి, బండారు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పోరాటాల సారథి సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

(సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు )

ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

మహాసభల కరపత్రం విడుదల2025 జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభల్ని జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం చైర్మన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్బంగా చుక్క రాములు మాట్లడుతూ కార్మిక, కర్షక, రైతాంగ పోరాటాలకు ఎర్రజెండా నాయకత్వం వహించిందన్నారు. బూర్జువా పార్టీలకు భిన్నంగా ప్రత్యామ్నాయ విధానాలతో పనిచేస్తున్న సీపీఐఎం రాజకీయ విధానాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. మహాసభల జయపద్రం కోసం అన్నివర్గాల ప్రజలు సహాకరించాలని కోరారు. రాబోయే కాలంలో మరిన్ని సమరశీల పోరాటాలు సాగించే దిశగా మహాసభల్లో నిర్ణయాలు తీసుకుటామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బీరం మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు పి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## భవాని మాత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు శ్రీ సంత్ తపస్వి రాంరావ్ మహారాజ్ ల మందిరము వార్షికోత్సవంలో పాల్గొన్నా

### మహారాష్ట్ర పౌరాదేవి పీఠాధిపతి ఎమ్మెల్సీ శ్రీ బాబుసింగ్ మహారాజ్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 17

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరధిలోని రాజారాంతాండ లో ఆదివారం రోజున భవాని మాత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, మరియు శ్రీ సంత్ మహాన్ తపస్వి రాంరావ్ మహారాజ్ మందిరము 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బంజారాల కాశీ అయిన మహారాష్ట్రలోని వాషిమ్ జిల్లా పౌరాదేవి పీఠాధిపతి శ్రీ బాబు సింగ్ మహారాజ్ గారు పాల్గొన్నారు రాజారాంతాండ వాసులు మహారాజ్ గారికి ఘన స్వాగతం పలుకుతూ భజనలు మరియు బంజారా ఆటపాటలతో బాబూసింగ్ మహారాజ్ ను ఘనంగా స్వాగతం పలికారు తదనంతరం మహారాజ్ ను తాండ నాయక్,కారోబారి మరియు గ్రామ పెద్దలు ఘనంగా సన్మానం చేశారు. అదే విదంగా తాండ వాసులు శనివారం నాడు మందిరం వద్ద రాత్రి ఆయా తాండల నుండి భజన్ దిండి లు వచ్చి భజన కార్యక్రమం నిర్వహించారు.తాండ కు విచ్చేసిన శ్రీ బాబుసింగ్ మహారాజ్ గారు భవాని మాత మందిరము ముంగిట భోగ్ భండార్ కార్యక్రమం లో పాల్గొన్నారు తదనంతరం మహారాజ్ గారు భక్తులకు ఉపసందేశం ఇస్తూ ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవాలని, ప్రతి ఒక్కరు తమ తల్లి దండ్రులులకు సేవ చేయాలనీ, మన ధర్మాన్ని కాపాడు కోవాలని అలాగే ప్రతి భవాని భక్తులు మధ్యపాన వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలకు ఉపదేశం ఇచ్చారు ఈ ధుమపానం మరియు మధ్యపానం వలన ఎన్నో కుటుంబాలలో వారికీ ఆరోగ్యం నాశనం అవుతున్నాయని తెలియపర్చారు.తాండలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరిచంద్ మహారాజ్ (హనుమాన్ )భవాని మాత భక్తులు భజన్ దిండిలు తాండ నాయక్, కారోబారి మరియు గ్రామ పెద్దలు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ ఎంపీటీసీ లు యువకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు







## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

### బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

లింగాపురం గ్రామానికి చెందిన మినుముల రాజు తల్లి మినుముల రామక్కగారు ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలిసి లింగాపురం గ్రామానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిబీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి ఆలాగే వారితో పాటు చెన్నరావుపేట మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, చెన్నారావుపేట మండల నాయకులు బక్కతట్ల రవీందర్, మండల నాయకులు, గ్రామ యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు...



## గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి

వికారాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:-

ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్యాట వీరేశం తండ్రి అంజయ్య వయసు 42 సంవత్సరాలు వృత్తి హెూటల్ వ్యాపారం దుర్గ భవాని హెూటల్ నివాసం గంగారం వికారాబాద్ పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇచ్చినాడేమనగా ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు తన హెూటల్ తెరవడానికి హెూటల్కు రాగా తన హెూటల్ సెట్టర్ ముందు ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు అందాజా 40 45 సంవత్సరాలు గల వ్యక్తి చనిపోయి ఉన్నాడు అని అతను గత కొన్ని రోజుల నుండి రైల్వే స్టేషన్ ఏరియాలో భిక్షాటన చేస్తూ ఇక్కడే రైల్వే స్టేషన్ ఏరియాలో సెటర్ల ముందు పడుకునే వాడు . అతనికీ ఆహారం సరిగ్గా లేక ఆకలితో చనిపోయి ఉంటాడని, ఇతని వంటిపై గ్రీన్ కలర్ షర్ట్ దానిపై ఉలన్ చలికోటు, దానిపై రెడ్ చలి కోటు,బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. తగిన చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు



## టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలకు అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల కు పంపాలి

ఆదిలాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

సజావుగా , ప్రశాంత వాతావరణం లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని అధికారులకు సూచనలుజిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆదివారం జిల్లా కేంద్రం లోని నలందా కళాశాల మావాల, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్, తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ లో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల ఏర్పాట్లను, హాజరు శాతాన్ని పరిశీలించారు. గ్రూప్-3 పరీక్ష కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. అనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 29 పరీక్ష కేంద్రాల్లో 10, 255 అభ్యర్థులకు గాను 6,612అభ్యర్థులు పరీక్షకు (64.48 శాతం )హాజరయ్యారని, 3,643 మంది అభ్యర్థులు ఆబ్సెంట్ అయ్యారని ,

అలాగే మధ్యహ్నం జరిగిన పరీక్ష లో 6581 మంది హాజరు 3674 మంది గైర్హాజర్ అయ్యారని, (64.17 శాతం ) జిల్లా పాలనాధికారి తెలిపారు.ఈ సందర్భంగా పరీక్ష లు ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని ఆన్నారు.





# ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులపై విచారణ చేపట్టాలి

**ప్రభుత్వ భూములలో వెలసిన అక్రమ నిర్మాణాలలో పంచాయతీ కార్యదర్శులు, అధికారుల పాత్ర**

**జిపిల అవినీతిలో డిపిఓల పర్యవేక్షణ, పాత్రలపై సమగ్ర విచారణ జరగాలి**

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి సమీ**

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 17)



గతంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి నిధుల విషయంలో రాష్ట్రంలో చాలా చోట్ల అవినీతి అక్రమాలు జరిగాయని వీటిపై సమగ్ర విచారణ జరగాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి సమీ అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ఎన్నో నిధులు కేటాయించిందని ఆ నిధులను చాలా చోట్ల పాలకమండళ్ళు దుర్వినియోగం చేశారని అన్నారు. గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంలో పర్యవేక్షణ చేయాల్సిన జిల్లా పంచాయతీ అధికారుల (డిపిఓ) పాత్ర ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్లు అప్పుల్లో కూరుకుపోయారని అన్నారు. చాలాచోట్ల డిపిఓల కనుసన్నల్లో పనులు చేయకుండానే గ్రామ పంచాయతీల నిధులు గోల్ మాల్ అయిన ఫిర్యాదులు పత్రికల ద్వారా వెలువడ్డాయని, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదులు కూడా అందాయని ఆయన అన్నారు. ఇప్పటికి పలు గ్రామ పంచాయతీలలో రిజిస్టర్లు సక్రమంగా లేవని స్పష్టం చేశారు. జిపి లో ఉండే ప్రతి రిజిస్టరును ఎలాంటి షరతులు లేకుండా ఏ సమయంలోనైనా తనిఖీ చేసే అవకాశం గ్రామ పౌరులకు ఇవ్వాలని కోరారు. ప్రతి జిల్లాలో గతంలోని డిపిఓల పనితీరుపై విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలకు అనుమతుల ఇచ్చిన విషయంలో పంచాయతీ కార్యదర్శులు, అధికారుల పాత్ర కళ్లకు కనిపించినట్లు చూపిస్తుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో అక్రమ నిర్మాణాలపై విచారణ చేయాలని కోరారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా అధికారులు, ఉద్యోగులు నిజాయితీగా వృత్తి ధర్మంగా తమ విధులను నిర్వర్తించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు.

# మంగపురం కాలనీ కీ రూ 20 లక్షల కేటాయింపు సిసి రోడ్ ల పనులు ప్రారంభం.

**ఎన్ ఎస్ యు ఐ ఉప్పల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కిషోర్ బండిరాల అధ్యక్షతలో సంబరాలు**

**రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**

(తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 17)

ఆదివారం నాలుగవ డివిజన్ మీర్పేట్ హెచ్ బి కాలనీ పరిధిలోని మంగపురం కాలనీ ఎన్నో ఏళ్లుగా ఆపరిష్కృతంగా ఉన్న రోడ్ సమస్య పరిష్కారానికి నోచుకుంది. కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో సీసీ రోడ్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశారు. దీంతో ఆదివారం రోజు నా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ ఉప్పల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కిషోర్ బండిరాల మాట్లాడుతూ నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, మందుముల పరమేశ్వర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో ఉప్పల్ ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ ప్రెసిడెంట్ కిషోర్ బండిరాల, ఎన్ ఎస్ యు ఐ యువ నాయకులు రాజేష్, తరుణ్, చింటూ, గణేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకు బియ్యం వితరణ.

( తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 17 )

ఓదెల మండల కేంద్రంలో ఓదెల గ్రామంలో వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకు బియ్యం వితరణ ను అందజేయడం జరిగింది.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గాండ్ల ప్రశాంత్ కుటుంబానికి, అనారోగ్యంతో మరణించిన కొంద్ర లస్మవ్వ కుటుంబ సభ్యులకు చెరో 50 కేజీ ల బియ్యాన్ని ఓదెల మల్లికార్జున స్వామి దేవస్థాన మాజీ ధర్మకర్త డా. సతీష్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కుమార్,మల్లయ్య, కొంద్ర రాంచేంద్రం,రాజేశం,కుమారస్వామి,రాచెర్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా గ్రంథాలయములో విద్యార్థులకు ఉపన్యాస పోటీ

సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతిని

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం యందు ఈ కార్యక్రమంను గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శజి.అంజయ్య , గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వసుంధర సమక్షంలో వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు" పాఠశాల స్థాయి విద్యార్థులకు "వాతావరణ కాలుష్యం %-% కారకాలు దాని ప్రభావం" అనే అంశం పై "ఉపన్యాస పోటీ" నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు వారి వేంట ఉపాధ్యాయులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సహాయ గ్రంథపాలకులు ఆర్.శ్రీనివాస్, సిబ్బంది వరలక్ష్మి, సావిత్రి, మంజుల పాల్గొన్నారు.



# పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వదు వరులను ఆశీర్వదించిన

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

తాడ్వాయి మండలం మేడారం హరిత హొటల్ లో ఏటూరు నాగారం ఎస్ఐ తాజొద్దిన్ గారి వివాహానికి - ములుగు మండలం ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో ములుగు పట్టణానికి చెందిన డాబా గణేష్ గారి సోదరి వివాహానికి- ములుగు మండలం మల్లం పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు తిప్పరపు కిషన్ కూతురి సారి ఫంక్షన్ కు - ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మంత్రి వర్యులు సీతక్క గారి డ్రైవర్ ఆకుల భరత్ గారి కూతురి మొదటి పుట్టిన రోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క గారు - ములుగు పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి మనువడు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్ గారి కుమారుడు వేదాంత్ గారి పుట్టిన రోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన్న

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్, నవంబర్ 17:(తెలుగు వెలుగు ప్రతినిధి),

టిజిపిఎస్సి నిబంధనలు ప్రకారం పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్ అనుమతి లేనికారణంగా నిబంధనలు పాటిస్తూ, పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లు తీసుకురావద్దన్న ఆదేశాలను ఆయన అనుసరించారు. తన సెల్ ఫోన్‌ను వాహనంలోనే వదిలి వెళ్లి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, పర్యవేక్షణ, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు.పరీక్షల నిర్వహణలో నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరింటెండెట్లుకు సూచించారు. జిల్లాలో గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు 19 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో పరీక్షా సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్ష. పూర్తి అయ్యే వరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరాటంకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు అన్ని కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 3 సబ్జెక్ట్ ల్లో పరీక్ష ఉంటుందని మొదటి రోజు ఉదయం, సాయంత్రం అలాగే 18వ తేదీన ఉదయం ఒకపరీక్ష ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.5,867 అభ్యర్థులకు గాను గ్రూప్ - 03 పరీక్షలకు ఉదయం 3,187 హాజరు కాగా 2,680 మంది అనివార్య కారణాలవల్ల పరీక్షకు హాజరు కాలేదని,54.32% నమోదయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి.





# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

**రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

ములుగు మండలం లోని బంజారు పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచెం రఘు గారి భార్య ఇటీవలే మరణించగా వారి దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకల్లో పాల్గొన్నా మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి నవంబర్ 17

నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం ముకుంద్ నాయక్ తాండకు చెందిన గోవింద్ మహారాజ్ గారి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు మండల తాజా మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి,మాజీ జడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు సిద్దు,బలరాం,విట్టల్, నాయకులు అంజాగౌడ్, మల్లేష్, ప్రశాంత్ సాగర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# మహారాష్ట్ర సాధారణ ఎన్నికల సందర్భంగా సారంగాపూర్ మండలములోని రాంసింగ్ తండా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను సందర్శించి పరిశీలించిన :

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

నిర్మల్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి

మహారాష్ట్ర లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిలో బాగంగా ఏర్పాటు చేసిన సిర్పల్లి అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను ఈ రోజు ఆకస్మికంగా సందర్శించి చెక్ పోస్ట్ లలో సిబ్బంది తనిఖీల విధులను ఎస్పీ పరిశీలించారు. అందులో భాగంగనే అయా చెక్ పోస్ట్ లలో ఇప్పటికీ వరకు సీజ్ చేసిన నగదు, లీక్కర్, ఇతర వస్తువుల వివరాలను చెక్ పోస్ట్ అధికారులు ఎస్పీ కీ వివారించారు.

ఈ సంధర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ఎన్నికలలో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు,మద్యం ఇతర సామాగ్రి చెరవేయటాన్ని చెక్ పోస్టుల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నియత్రించాలని తెలిపారు. మహారాష్ట్ర నుండి మన రాష్ట్రంలోకి తిరిగే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో వీడియోగ్రఫీ తీసుకోవాలని అన్నారు. చెక్ పోస్ట్ లలో విధులు నిర్వర్తించే సిబ్బందికి అవసరమైన సదుపాయాల గురించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్ , పోలీస్ సిబ్బంది, చెక్ పోస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





## గ్రూప్-3 పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపిఎస్...

**మెదక్, నవంబర్ 17:(తెలుగు వెలుగు ప్రతినిధి),**

జిల్లాలో 19 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో మొదలయిన గ్రూప్-3 పరీక్ష.పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు,163 బిఎన్ఎస్ఎస్(144సెక్షన్)అమలు.జిల్లాలో పరిధిలో ఉన్న 19 గ్రూప్ -3 పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాటు చేసామని పరీక్ష కేంద్రాల వద్ద ,రూట్ లలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి,ఎస్.ఐ స్థాయి అధికారులను నియమించామని అన్నారు. జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ మెదక్ పట్టణంలోని మరియు మంబోజీపల్లి లోని పలు పరీక్ష కేంద్రలను పరిశీలించి బందోబస్తులో ఉన్న అధికారులకు పలు సూచలు చేశారు.ఎస్పీ వెంట సిబ్బంది ఉన్నారు.






## రోడ్డుపై పడిపోయిన ఫోను బాధితుడి అడ్రస్ కనుక్కొని అప్పగించిన

### సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ మల్లేశం

**సిద్దిపేట తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సిద్దిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మల్లేశం ఈరోజు రైతు బజార్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తుండగా వన్ ప్లస్ మొబైల్ రోడ్డుపై పడిపోయి ఉండగా అది తీసుకొని మొబైల్ ఎవరిది అని చుట్టుపక్కల వారిని విచారించగా ఎవరూ కూడా స్పందించనందున వెంటనే సీసీ కెమెరాలు సీసీ కెమెరాల ద్వారా మొబైల్ పడిపోయిన వ్యక్తిని గుర్తించి నూతన టెక్నాలజీ తో మొబైల్ పోగొట్టుకున్న లక్వేందర్ సింగ్ పంజాబ్ రాష్ట్రానికి చెందిన అతనిని రైతు బజారు వద్దకు పిలిపించి ఫోన్ అప్పగించినాడు.అడ్రస్ కనుక్కొని ఫోను అప్పగించినందుకు సదరు బాధితుడు సిద్దిపేట ట్రాఫిక్ కానిస్టేబుల్ మల్లేశంకు, కృతజ్ఞతలు తెలిపారు.



## ఇందిరానగర్ లో శ్రీ కనుక దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 17**

రెబ్బెన: కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలిసిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభు శ్రీ మహంకాళి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఆదివారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడి బియ్యలు, నైవేద్యాలు, పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పూజా అనంతరం ఆలయం ప్రధాన అర్చకులు దేవర వినోద్ అమ్మవారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్న వితరణ నిర్వహించారు.



# ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం సరైన చర్య కాదు

**కలెక్టర్ కు భద్రత కల్పించని పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి**

**రైతుల భూములను దౌర్జన్యంగా లాక్కోవాలనే చర్యలు మానుకోవాలి**

**రైతుల భూములను బలవంతంగా లాకుంటామని తిరుపతి రెడ్డి అనడం ప్రభుత్వానికి చెడ్డ పేరు**

**తిరుపతి రెడ్డి మూర?పు మాటలను ఖండించిన వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆవుటి రాజశేఖర్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 17 తెలుగు వెలుగు:**

ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఆవుటి రాజశేఖర్ అన్నారు. లగచర్లలో జరిగిన ఘటనపై ఆదివారం నాడు ఆయన నివాసంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ ఘటనపై ఆయన కొన్ని వ్యాఖ్యలు చేశారు కలెక్టర్ కు భద్రత కల్పించని పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ఐ స్థాయి నుండి ఎస్పీ వరకు వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వ అధికారు విజ్ఞప్తి చేశారు.కంపెనీల పేరుతో భూసేకరణ లో భాగంగా లగచర్ల గ్రామం మరియు ఆయా తాండాలకు సంబంధించిన భూములు కోల్పోతున్న రైతులు సమయమనంతో ఉండాలని సవినయంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు.అంతేకాకుండా ప్రజల మనోభావాలను గౌరవించి , రైతుల అభిప్రాయాలను సేకరించి వారికి నచ్చని యెడల దౌర్జన్యంగా భూములను వారి నుండి లాక్కోవాలనే చర్యను మానుకోవాలని ప్రభుత్వానికి సూచిస్తున్నానన్నాడు. ప్రజలకు ఇష్టం లేనప్పుడు మరొక ప్రాంతంలో భూసేకరణ జరిపించాలని ఆయన కోరారు.ప్రజా వ్యతిరేక విధానాలతో కొంతమంది కోసం తలవంచి, స్వార్థపూరితంగా నిర్ణయాలు తీసుకుంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీని రాబోయే కాలంలో బొంద పెడతారు అనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గమనించాలని ఆయన కోరారు.వికారాబాద్ జిల్లాలోని బొంబేస్పెట్ మండలం లగచర్ల లో ప్రభుత్వం చేస్తున్న భూసేకరణ ఆయా గ్రామాలు , తాండాలకు సంబంధించి భూములు కోల్పోతున్న ప్రజలు రైతుల యొక్క ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా లగచర్ల గ్రామానికి వెళ్లిన కలెక్టర్ కు భద్రత కల్పించని , విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికారులను కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డిని, పరిగి డిఎస్పి కరుణాసాగర్ రెడ్డిని,అడిషనల్ ఎస్పి రవీందర్ రెడ్డిని, ఎస్పీ నారాయణ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. విధులలో నిర్లక్ష్యము వహించిన చిన్న చిన్న విషయాలలో సస్పెండ్ చేసే పోలీసుఉన్నతాధికారులు,జిల్లా కలెక్టర్ కు మిగతా అధికారులకు భద్రత కల్పించనీ అధికారులు ఎందుకు? అని ప్రశ్నించాడు. ఇంత వరకు ఎందుకు సస్పెండ్ చేయలేదో తెలియజేయాలని రాష్ట్ర స్థాయి పోలీసు ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నాను ? అని అన్నారు.ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు కూడా ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు.ఘటన జరిగాక అరెస్టుల విషయంలో చూపిస్తున్నఅత్యుత్సాహం,శ్రద్ధ ఘటన జరగకముందు కలెక్టర్ కు భద్రత కల్పించే విషయంలో ఏమైందని నిలదీశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెడ్డ పేరు తెచ్చే విధంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మచ్చలు ఇచ్చే విధంగా విధులలో నిర్లక్ష్యం వహించిన పోలీసు శాఖ అధికారుల అందరినీ వెంటనే సస్పెండ్ చేయాలి అని డిమాండ్ చేశారు.ఫార్మా కంపెనీ ఉండని, ఇతర కంపెనీలు ఉండని ప్రభుత్వం పాలసీ నిర్ణయం తీసుకున్నప్పుడు, ప్రజలతో మమేకమై సామరస్య పూర్వకంగా వ్యవహరించి భూములు సేకరించే పని చేయని సంబంధిత అధికారులు మా వికారాబాద్ జిల్లాకు వద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. బలవంతాన ప్రజల నుండి భూములు లాక్కుంటామని కలెక్టర్ కార్యాలయం సాక్షిగా కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇన్చార్జి తిరుపతి రెడ్డి మాట్లాడిన చర్యల వల్ల , తీసుకునే మూర?పు నిర్ణయాల వల్ల మా కాంగ్రెస్ ప్రభుత్వానికి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెడ్డ పేరు వస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఒక రైతు బిడ్డగా,బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా ప్రభుత్వానికి



సూచిస్తున్నానన్నారు. ముఖ్యంగా గిరిజన బిడ్డల పైన కక్షపూరిత చర్యల ద్వారా భూములు సేకరిస్తామని కలెక్టర్ కార్యాలయం ముందే మీడియా సమక్షంలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొడంగల్ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డి వ్యాఖ్యలను సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో మన పశ్చిమ రంగారెడ్డి జిల్లా అనబడే ఈ వికారాబాద్ జిల్లాకు ప్రాజెక్టులను నిర్మించేందుకు గతలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాము కోటిపల్లి ప్రాజెక్టు. జుంటిపల్లి ప్రాజెక్టు అల్లాపూర్ ప్రాజెక్ట్,యాలాల శివ సాగర్ ప్రాజెక్టు, సర్పంపల్లి ప్రాజెక్టు , లక్నాపూర్ ప్రాజెక్టులు ఇలా పదుల సంఖ్యలో చిన్న , మధ్య తరహా ప్రాజెక్టులను నిర్మించి ఎలాంటి ప్రజలతో వ్యతిరేకత లేకుండా సామరస్య పూర్వకంగా ఒప్పించి మెప్పించి వేలాది ఎకరాల సాగునీటి ప్రాజెక్టులు చేయడం జరిగిందన్నారు.కానీ నేడు కేవలం 1300 ఎకరాల ఫార్మా కంపెనీల కోసం ప్రజలను అణచివేసి దౌర్జన్యంగా, దుర్మార్గపు పద్ధతిలో భూములు సేకరించడాని ప్రజలు మెచ్చరు అని సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా ప్రభుత్వానికి సూచిస్తున్నానన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సౌమ్యులు మృదుస్వభావి మంత్రివర్యులు శ్రీధర్ బాబు లాంటివారితో ఒక కమిటీ ఏర్పాటు చేసి దూరంలో రైతులను మెప్పించి ఒప్పించి భూ సేకరణ చేసి ఉంటే బాగుండేది అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆవుటి రాజశేఖర్ అన్నారు. కలెక్టర్ ను గాని , ప్రభుత్వ అధికారులు గానీ అధికారులపై గానీ ఎవరు దాడులకు పాల్పడిన అట్టి చర్యలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అంతేకాకుండా నిరుపేదలైన గిరిజన బిడ్డలను బడుగు బలహీన వర్గాల బిడ్డలను అణచివేసే ధోరణితో భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తే మాత్రం రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బొంద పెడతారు అనే విషయాన్ని మరిచిపోవద్దని ఆయన సూచించారు. పార్టీకి నష్టం కలిగించే చర్యలు ఎవరు చేసినా వారిపైన తగిన ఆధారాలతో ఏఐసిసి అధ్యక్షులవారు మల్లికార్జున ఖర్గే కు , దేశ ముఖ్య నాయకులు సోనియా గాంధీకి , రాహుల్ గాంధీకి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.కొంతమంది ప్రజా ప్రతినిధులు, వారి అనియాయులు అవసరానికి ఒక పార్టీలో చేరుతూ , పూటకో పార్టీలోకి మారుతూ అవకాశం కోసం ఎదురుచూస్తూ,అధికారం కోసం అంగలారుస్తూ అధికారంలోకి వచ్చి , గద్దె మీద కూర్చున్నాక పేద ప్రజలను ఇబ్బంది పెట్టి కాంగ్రెస్ పార్టీకి నష్టం చేసే పనులు ఎవరు చేసినా సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా మేము సహించమని ఆయన అన్నారు.ఫార్మా పేరుతో బడుగు బలహీనవర్గాల పైన జరుగుతున్న దుశ్చర్యలపై తెలంగాణ శాసనసభ పతి స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని కోరుతున్నాం అన్నారు.

## తుడుం దెబ్బ నాయకుడి గృహప్రవేశానికి హాజరైన ఆత్రం సుగుణక్క

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 17**

తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమురంభీమ్ కాలనీలో నిర్మించిన నూతన గృహప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. అంతక ముందు భర్త భుజంగరావుతో కలిసి సుగుణక్క నూతన గృహంలో పూజలు చేసి, గణేష్ దంపతులకు ఆదివాసి సాంప్రదాయం ప్రకారం నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్ జాదవ్, సుభాష్ షిండే తదితరులు పాల్గొన్నారు.



## రేపు గ్రూప్ 3 పరీక్ష కేంద్రాల విద్యాసంస్థలకు సెలవులు

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 17**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలలో ఉన్న విద్య సంస్థలకు రేపు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే తెలిపారు. ఈ నెల 17, 18 తేదీలలో జిల్లాలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షలలో భాగంగా రేపు ఉదయం 10 గంటల నుండి 12:30 నిముషాలు వరకు పేపర్ 3 రెండవ రోజు పరీక్ష జరుగుతుంది అని అన్నారు. పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసినా విద్యాసంస్థలకు సెలవు ఇచ్చినట్లు తెలిపారు.



## అనారోగ్యంతో ఈస్గాం హెడ్ కానిస్టేబుల్ మృతి

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 17**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలం ఈస్గాం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బషీరుద్దీన్ (59) అనారోగ్యంతో మృతి చెందాడు. సివిల్ కానిస్టేబుల్ గా విధులో చేరిన బషీరుద్దీన్ జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అంతక్రియల నిమిత్తం తక్షణ సహాయం కింద 20000 రూపాయలు అందజేసినట్లు అధికారులు తెలిపారు.



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు టైకాన్ కేరళ సమ్మిట్ ఆహ్వానం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును టైకాన్ కేరళ-2024 సమ్మిట్ ఆహ్వానించింది. డిసెంబర్ 4, 5 తేదీల్లో కోచీలోని గ్రాండ్ హయత్ హోటల్ వేదికగా 13వ ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కాన్ఫరెన్స్ సమ్మిట్ జరుగనున్నది. ఈ సమ్మిట్‌కు వివిధ రంగాలకు చెందిన కంపెనీల సీఈవోలు, స్టార్టప్స్ వ్యవస్థాపకులు, పరిశ్రమల నిపుణులు వెయ్యిమందికిపైగా హాజరవనున్నారు. 'మిషన్ 2030- ట్రాన్స్‌ఫార్మింగ్ కేరళ' థీమ్‌తో సమ్మిట్ జరుగనున్నది. డిసెంబర్ 5న సాయంత్రం జరిగే సమ్మిట్ ముగింపు వేడుకలకు హాజరు కావాలని జాకబ్ జోయ్, టైకాన్ చైర్మన్ వివేక్ కృష్ణగోవింద్ కేటీఆర్‌కు ఆహ్వానం పలికారు.



# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష ..

**కరీంనగర్ బ్యూరో తెలుగు వెలుగు**

జిల్లాలో గ్రూప్-3 పరీక్ష మొదటిరోజైన ఆదివారం ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు





సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి.. క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థిని లోనికి పంపించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు) జిల్లాలోని తిమ్మాపూర్ లో ఉన్న శ్రీ చైతన్య, వాగేశ్వరి, విట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలోని ట్రినిటీ కాలేజీ, భగవతి హై స్కూల్, ఫండస్ హై స్కూల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సీలు ను అదనపు కలెక్టర్, ఆర్డీఓ మహేశ్వర్, ఏసీపీ విజయ్ కుమార్, పరీక్ష రీజినల్ కో-ఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ సమక్షంలో తీశారు. అనంతరం అధికారులు.. స్ట్రాంగ్ రూమ్ ల నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కాళీ చరణ్ తదితరులు ఉన్నారు.

# అరుణ సేవాసమితి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## - బిజెపి టౌన్ అధ్యక్షులు ఎన్.నర్సింగ్ గౌడ్

**రామచంద్రపురం / నవంబర్ 17/ తెలుగు వెలుగు :**

సంగారెడ్డి జిల్లా 112 డివిజన్ రామచంద్రపురం పట్టణం లోని ఐదుగుడిల పోచమ్మ ఆలయం పకన్న ప్రభుత్వ పాఠశాలలో నేడు నలగండ్ల వీరభద్రయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా అరుణ సేవాసమితి ఆధ్వర్యంలో శ్రేష్ఠ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నల్లగండ్ల ఎన్ నర్సింగ్ గౌడ్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ వైద్య శిబిరానికి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నలగండ్ల స్పందన మాట్లాడుతూ ఆదివారం రోజు మ అమ్మ గారైన అరుణ పేరుతో ఈ సేవ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. అందులో భాగంగా మ నాన్న విర భద్రయ్య గౌడ్ జన్మదిన సందర్భంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రజలకు ఎలాంటి సమస్యలున్న మ హాస్పిటల్ లో నిరు పెదాలు కూడా వైద్యం చేసుకునే సౌకర్యం ఉందని కావున ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరానికి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్, నరేందర్ రెడ్డి, భిక్షపతి యాదవ్, రాగం రమేష్ యాదవ్, బైకన్ సాయిలు యాదవ్, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# కాట రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా నూతన బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ప్రారంభించారు

## - బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాట రాజు గౌడ్ జన్మదినం సందర్భంగా,

## - అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ను ప్రారంభించారు.

**అమీన్పూర్/ నవంబర్ 17/ తెలుగు వెలుగు :**

సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పిఎన్ఆర్ కాలనీ వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాట రాజు గౌడ్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీని ఆఫీస్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాట సునీత రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఒక ముఖ్య ఉద్దేశం తోటి అమీన్పూర్ లో బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ను ప్రారంభించుకోవడం జరిగింది, మన మాజీ మంత్రివర్యులు హరీష్ అన్న ఆశీస్సులతో ఈ యొక్క ఆఫీసును ప్రారంభించడం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు మా దృష్టికి తీసుకొస్తే దాని పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కాట సునీత రాజు గౌడ్ వివరించారు.

ఈ కార్యక్రమానికి కాట రాజు గౌడ్ జన్మదిన సందర్భంగా మరియు పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ రెడ్డి మరియు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావడం జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.



# ఇస్నాపూర్ లో కార్తీక వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న,

## - తాజా మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి

**పటాన్చెరు / నవంబర్ 17/ తెలుగు వెలుగు :**

ఇస్నాపూర్ జై గోకుల కృష్ణ యాదవ్ సేవా సంఘం సభ్యులు నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమంలో ఫాల్గొన ఇస్నాపూర్ తాజా మాజీ ఉప సర్పంచ్ శోభ కృష్ణ రెడ్డి. ఈ కార్యక్రమానికి ఇస్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం, ఇస్నాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, మహిళలు , యువకులు మరియు తదితరులు హాజరయ్యారు.




# రాయికల్ పట్టణంలో బైక్ షోరూం ప్రారంభించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**తెలుగు వెలుగు రాయికల్**

రాయికల్ పట్టణ కేంద్రంలో అయోధ్య మాజీ ఎంపీటీసీ గంగాధర్ ఎలక్ట్రానిక్ బైక్ షోరూం ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పెరుగుతున్న కాలుష్యాన్ని పెట్రోల్ ధరలను పరిగణలోకి తీసుకొని వాహన దారులు ఎలక్ట్రికల్ వాహనాల వైపు ఆలోచించి కొనుగోలు చేస్తున్నారు ఎలక్ట్రికల్ బైక్ వాడే వారి సంఖ్య పెరుగుతుంది వాహన దారులకు సర్వీస్ తో పాటు ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని షోరూం యాజమాన్యానికి సూచించారు . పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి , మహేందర్ గౌడ్ , మంద రమేష్ , షకీర్ , మైపాల్ , గంగాధర్ ,రాకేష్ , దివాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కుల గణన సర్వేలో అంగన్వాడీ టీచర్ల సేవలు

**తెలుగు వెలుగు నవంబర్ 17 నార్సింగి**

కుల గణన సర్వేలో ఇంటింటా తిరుగుతూ సెలవు దినాలలో కూడా సర్వేలు చేస్తున్నారు ప్రభుత్వ అధికారులకు సహకరిస్తున్నారు అంగన్వాడీ టీచర్ల సేవలు అభినందనీయం



# గీత కార్మికుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**తెలుగు వెలుగు రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన బొల్లపల్లి రాములు (54) ఆదివారం ఉదయం తాటి చెట్టు ఎక్కుతుండగా కాలుజారి ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గీత కార్మికుని పరామర్శించి మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి కోరారు.



# తుడుం దెబ్బ నాయకుడి గృహప్రవేశానికి హాజరైన ఆత్రం సుగుణక్క

**జన్నారం17 నవంబర్ (తెలుగు వెలుగు )**

తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొమరం భీమ్ కాలనీలో నిర్మించిన నూతన గృహప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్చార్జి ఆత్రం సుగుణక్క,కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.అంతకముందు భర్త భుజంగరావుతో కలిసి సుగుణక్క నూతన గృహంలో పూజలు చేసి,గణేష్ దంపతులకు ఆదివాసి సాంప్రదాయం ప్రకారం నూతన వస్త్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సునిల్ జాదవ్,సుభాష్ షిండే తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామెల్

**తెలుగు వెలుగు మోత్కూరు మండలం నవంబర్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కుమార్తెలు బుర్ర పృథ్వీక,తేజశ్రీ ల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ పురుగుల వెంకన్న, పన్నాల శ్రీనివాసరెడ్డి, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి నియామకం

**తెలుగు వెలుగు నవంబర్ 17 ఇల్లంతకుంట**



రాజన్న సిరిసిల్ల జిల్లా టీపీసీసీ లీగల్ సెల్ కాంగ్రెస్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా ఇల్లంతకుంట మండలానికి చెందిన యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి ని నియామకం చేస్తూ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ ప్రకటలలో తెలిపారు. ఈ సందర్భంగా యువ న్యాయవాది కడగండ్ల తిరుపతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మనకొండూర్ శాసన సభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ , రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ , జిల్లా చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్ లకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తారని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి న్యాయపరమైనటువంటి సమస్యల పరిష్కారానికి తోడ్పడుతానని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

## అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్

**తెలుగు వెలుగు వలిగొండ మండలం నవంబర్ 17**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించకుండా చిన్న చూపు చూడడంతో ఉద్యమకారులు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. ఉద్యమకారులను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాల్లో ఒక ప్రకటన ఉద్యమకారులకు కేటాయించడం చాలా సంతోషమని ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాద బాధితున్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**మెట్ పల్లి తెలుగు వెలుగు (నవంబర్17)**

కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు సుంకెట ఆనంద్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వెన్నెముకకు చికిత్స చేయించుకోగా ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మెట్లచిట్టాపూర్ గ్రామంలోని ఆనంద్ నివాసంలో ఆయన కుమారుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. కృష్ణారావు వెంట మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, మాజీ మండల పరిషత్ సభ్యులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# బాచుపల్లి సర్వే నెం. 51, 52లో ప్రైవేటు వ్యక్తుల అక్రమాలు..

**అర్ధరాత్రి రోడ్డును చదును చేసి ఆక్రమణకు యత్నం..**

**రెవెన్యూ అధికారులు రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలి**

**బాచుపల్లి విజయదుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వినతి**

**కుత్బుల్లాపూర్ తెలుగు వెలుగు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, బాచుపల్లి మండల పరిధిలోని సర్వేనెంబర్ 51, 52 లో గల విజయదుర్గ నగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు ఆక్రమణలను అడ్డుకోవాలని ఆ కాలనీ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఆదివారం విజయదుర్గ నగర్ ప్లాట్ల ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు ప్రైవేటు వ్యక్తులు అర్ధరాత్రి వేళల్లో జేసీబీలతో రోడ్డును చదును చేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారని, సర్వేనెంబర్ 48, 49కు చెందిన కొందరు బిల్డర్లు పక్క వెంచర్ కోసం తమకు సంబంధించిన స్థలం నుండి రోడ్డు చదునుచేస్తున్నారని ఆరోపించారు. సుమారు 30 ఏళ్ల క్రితం నాడే తామందరం ఇక్కడ ప్లాట్లు వ్యాలిడ్ సేల్‌డీడ్ ప్రకారం కొనుగోలు చేశామని, గతంలో రెవెన్యూ అధికారులు ఇది అసైన్డ్ ల్యాండ్ అని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశారని, దీంతో తాము కోర్టును ఆశ్రయిస్తే స్టేటస్‌కో ఆర్డర్ ఇచ్చిందన్నారు. సర్వేనెంబర్ 51, 52 లో ఎలాంటి అర్హతలేని థర్డ్ పర్సన్స్ ఇక్కడ రోడ్ చదును చేసుకుని వెళుతుంటే వారందరినీ అడ్డుకోవడానికి మేమందరం ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. 1997, 98 పహానీలో వెండర్ శ్రీ లక్ష్మి హౌజింగ్ ఎంటర్ ప్రైజెస్ పేరు రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ చేయబడిందని, కాలమ్ 16 లో ఇవి ఇళ్ల ప్లాట్లుగా చూపించబడిందని వివరించారు. అప్పటి రికార్డుల ప్రకారం ఇది ప్రైవేటు భూమి అని పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన తామందరం నమ్మి కొనుగోలు చేశామని, మేము కొనుగోలు చేసినప్పుడు మా జీతాలు సుమారు రూ. 1000గా ఉండేవని, దాంట్లో నుండి రూ. 400 ఈఎంఐలు కడుతూ వచ్చామని తెలిపారు.

రాత్రి 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుని చదును చేస్తున్నారని, అడిగిన వారిపై ఈ విధంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2021లో కోర్డును ఆశ్రయించినప్పుడు నోటీసులు ఇవ్వకుండా ఖాళీ చేయించడం చట్టవిరుద్ధం అని జడ్జి చెప్పి రిజంప్షన్ ఆర్డను కోర్టు క్యాన్సిల్ చేసిందని, రెవెన్యూ అధికారులు వెళ్లి ఆ స్థలాన్ని పరిశీలించి డూ ద నీడ్ ఫుల్ అని చెప్పి ఆర్డర్ కాపీలో పేర్కొన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రతీ ఒక్కటి తమ వద్ద డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఉందని, రెవెన్యూ అధికారులు రికార్డులు మార్చుకుంటు వెళ్లారని, పోజిషన్‌లో ఉన్న తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, దీంతో గతంలో 2017-07-13న హైకోర్టును ఆశ్రయించగా జస్టిస్ రామలింగేశ్వర్‌రావు సర్వేనెంబర్ 51, 52 రికార్డ్స్ ఈజ్ మిస్‌డ్ ఫ్రమ్ కుత్బుల్లాపూర్ బాచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ అని పేర్కొన్నట్లు తెలిపారు. తాము కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన అన్ని రకాల హక్కులను రెవెన్యూ అధికారులు తమకు కల్పించాలని, తమ జీవితాలు వృద్ధాప్య దశకు చేరుకున్నాయని, ఇళ్ల నిర్మించుకోవాలనే తమ కలను ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి మా 400 మందికి అన్ని విధాలుగా న్యాయం చేయాలని, అదేవిధంగా రోడ్డు ఆక్రమిస్తున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలుతీసుకోవాలని విజయదుర్గ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్‌ను, రెవెన్యూ అధికారులను కోరారు.





# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైంది

**శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ పిలుపు**

**ప్రముఖ కవి రచయిత తెలుగు ఉపాధ్యాయులు కె గోపాల్ జి కి ఉపాధ్యాయ స్ఫూర్తి అవార్డు ప్రధానం.**

**ప్రముఖ విద్యా సామాజిక సంస్థ శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఉపాధ్యాయ వృత్తి అత్యున్నతమైందని శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ పేర్కొన్నారు. సమాజంలో విలువలతో కూడిన విద్యను అందించే సౌభాగ్యం ఒక ఉపాధ్యాయానికి లభిస్తుందని తల్లి తండ్రి తర్వాత గురువు స్థానం చాలా గొప్పదని ఉమేష్ కుమార్ పేర్కొన్నారు ఆదివారం ఉదయం బిర్లా ప్లాంటోరియం భాస్కర ఆడిటోరియంలో హైదరాబాదులోనీ ప్రముఖ విద్యా సంస్థ శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహించిన టీచర్స్ ఇన్సిపిరేషన్ స్ఫూర్తి అవార్డుల ప్రధానోత్సవానికి సంస్థ చైర్మన్ డాక్టర్ పట్నము కమల మనోహర్ అధ్యక్షత వహించగా ప్రముఖ విద్యావేత్తలు గాంధారి ప్రభాకర్ జ్యోత్స్న రాణి డాక్టర్ ప్రవీణ నాయుడు డాక్టర్ సాహిత్యవల్లి డాక్టర్ మునిష్ జిందాల్ పట్నం సుజాత లు పాల్గొన్న ఈ కార్యక్రమము లో బోధనా రంగంలో విశిష్ట సేవలందిస్తున్న 75 మంది ఉపాధ్యాయులకు టీచర్స్ పూర్తి అవార్డులను ప్రధానం చేశారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ప్రసంగిస్తూ ప్రభుత్వ ప్రైవేటు విద్యా రంగంలో ఉపాధ్యాయులు విశిష్టమైన సేవలు అందిస్తున్నారని వారి బోధన పటిష్టంగా ఉన్నందున సమాజం ప్రామాణిక మనుగడ కొనసాగుతుందని ఆయన అన్నారు

తెలుగు ఉపాధ్యాయులు కే గోపాల్ జి కి టీచర్స్ స్పూర్తి అవార్డు ప్రధానం సీనియర్ ఉపాధ్యాయులు బోధనా రంగంలో నూతన ప్రయోగాలు నిర్వహిస్తున్న కందుకూర్ గర్ల్స్ హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు కె గోపాల్ జి కి టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డుతో పాటు ప్రశంసా పత్రము దుశ్యాలువతో శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ప్రధానం చేశారు. అంకితభావంతో బోధనలో నిమగ్నమై కృషి చేస్తున్న గోపాల్ జీ నీ ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు సత్కరించి అభినందించారు.





# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కు అందజేత

**తెలుగు వెలుగు మోత్కూరు మండలం నవంబర్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సూచన మేరకు మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన పొల్కమ్ శేషయ్య కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన37,500 రూపాయల చెక్కును జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి అందజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్, మున్సిపల్ కో అప్షన్ మెంబర్ గణగాని నర్సయ్య, జినుకల కనకయ్య,బద్దం నాగార్జున్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుధాగాని పాండు,సమీర్,మెంట నగేష్, కొనతం నరేందర్ రెడ్డి,బీసు రాహుల్,నరేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# దోభి ఘాట్ లు అడగవద్దు

**విద్యనే అన్ని సమస్యలకూ పరిష్కారం**

**విద్య వసతుల అభివృద్ధి గురించి అడగండి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**కోటప్ప కొండ లో రజకుల వనసమారాధన మరియు ఆత్మీయ సమ్మేళనం**

**ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**తెలుగు వెలుగు షాద్ నగర్, నవంబర్ 18:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నరసరావుపేట నియోజకవర్గంలోని కోటప్ప కొండ నందు రజకుల అన్నదాన ధర్మ సత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రజకుల వనసమారాధన మరియు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రజకులు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. పాలకులకు ధోభి ఘాట్ల ఏర్పాటు కోసం అడగవద్దని కోరారు. విద్యనే అన్ని సమస్యలకూ పరిష్కారం కావున మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం రెసిడెన్షియల్ స్కూల్ ల కోసం, విద్య వసతులకోసం వినతులు సమర్పించాలని కోరారు. రజకులు అన్ని రంగాల్లో రాణించి రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు, శాసన మండలి సభ్యులు దువ్వరపు రామారావు, ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రపుసల రామకృష్ణ, నరసరావుపేట నియోజక వర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**కోటప్ప కొండ ను దర్శించుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నరసరావుపేట నియోజకవర్గం లోని రజకుల వనసమారాధన మరియు ఆత్మీయుల సమ్మేళన పర్యటనలో భాగంగా కోటప్ప కొండను షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు







నియోజవర్గం చెందిన ముఖ్య నాయకులు నర్సప్పగూడ కృష్ణ , తుపాకుల శేఖర్, రాయికల్ శ్రీనివాస్, కొమ్ము కృష్ణ, ఇబ్రహీం, శేఖర్ సెట్, సీతారాములు, చేగుర్ శివ, చిలకమర్రీ నర్సింలు, బండోనిగూడ బుచ్చన్న, కమ్మదనం నవీన్, రాజు తదితరులు కోటప్ప కొండ పరమ శివుడి పవిత్ర క్షేత్రాన్ని దర్శించుకున్నారు.

# నేడు మోత్కూర్ కి ఎమ్మెల్యే రాక

**తెలుగు వెలుగు ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి ఆదివారం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 5 కోట్ల రూపాయలు మంజూరి అయినందున అంబేద్కర్ విగ్రహం నుండి బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు మెయిన్ రోడ్ అభివృద్ధి పనులను సోమవారం ఉదయం 10:30 గంటలకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ శంకుస్థాపన చేయనున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# ఏఎంసి ఛైర్మన్ కు ఘన సన్మానం

**మెట్ పల్లి తెలుగు వెలుగు (నవంబర్17)**

మెట్ పల్లి ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుని నూతనంగా నియమితులైన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను ఘనంగా సన్మానించిన మెట్ పల్లి ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని

**- ఈనెల 20న జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్షలో ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనండి**

**తెలుగు వెలుగు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కొరకు 500 కోట్ల రూపాయల నిధులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.నిధుల విడుదల కోసం ఈనెల 20వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని "రైతు బజార్ దగ్గర " నిర్వహిస్తున్న" సామూహిక నిరసన దీక్షలో "రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఎం ఇంటింటి కార్యక్రమంలో భాగంగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించడానికి నిర్మాణం చేపట్టిన బస్వాపూర్ ప్రాజెక్టు చివరి దశలో ఉన్నదని అన్నారు.గత పాలకులు నిర్వాసితులను ఆదుకోవడంలో విఫలమతే ఈ ప్రభుత్వం కూడా నిర్వాసితులను ఆదుకునే విషయంలో,ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో ఉదాసీనతతో వ్యవహరిస్తుందని అన్నారు. గతంలో రిజర్వాయర్లో కొన్ని నీళు నింపడంతో బస్వాపురం, ముత్తిరెడ్డిగూడెం, గంగసానిపల్లి,రాయగిరి చెరువులు నింపడం వల్ల ఆయా గ్రామాల రైతులకు సాగుకు నీరు ఉపయోగపడిందని అన్నారు. కాని ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత బస్వాపురం రిజర్వాయర్ లోకి చుక్కనీరు కూడా తేవడం లేదని ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి యాదగిరిగుట్ట మండలాలకు సంబంధించిన చెరువులు మాత్రం నింపుతున్నారని మరి ఈ ప్రాంతంలో ఎందుకు చెరువులను నింపడం లేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం నీటితో ఈ ప్రాంత చెరువులను కూడా నింపాలని కోరారు.ముంపు గ్రామాలకు నష్టపరిహారంతో పాటు, ప్రాజెక్టు పూర్తి కోసం కూడా నిధులు విడుదల చేయాలని వీటి సాధన కోసమే సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు,రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు ముంపు గ్రామాల ప్రజలు కూడా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం.జిల్లా కమిటీ సభ్యులు దయాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండా అశోక్,గ్రామ కార్యదర్శి కూకుట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ప్రశాంతంగా ముగిసిన మొదటి రోజు గ్రూప్-3 పరీక్షలు

**- సమయపాలన పాటించాలని వెల్లడించిన పోలీసులు**

**పటాన్చెరు/ నవంబర్ 17/ తెలుగు వెలుగు :**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 43 పరీక్ష కేంద్రాలలో పరీక్షలకు 15,123 మంది అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యారు. గ్రూప్ -3 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు గాను ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉన్నాయి., అలాగే పరీక్షా కేంద్రల పరిసరాల్లోని అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేశారు .పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో పటాన్ చెరు, అమీన్ పూర్ మండలాల్లో 15 పరీక్ష కేంద్రాల్లో గ్రూప్ -3 పరీక్షలలో 4608 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు.పరీక్ష సెంటర్లకు ఒక నిమిషం ఆలస్యం నిబంధనలు వర్తింపులో భాగంగా సదాశివపేట్ గ్రామానికి చెందిన నాగరాజు 9:31 నిమిషానికి పరీక్షా కేంద్రానికి రాగా పోలీసులు అనుమతించలేదు. అంతటితో పరీక్ష రాయడానికి వచ్చిన అభ్యర్థి నాగరాజు కోపంతో హాల్ టికెట్ అక్కడే చంపేసి వెళ్లిపోయాడు.గ్రూప్ -3 పరీక్ష కేంద్రాల వద్ద పోలీసుల గట్టి బందోబస్తు మధ్య సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్టు అమలులో చేశారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతులు ఏర్పాట్లు కల్పించారు.పరీక్ష కేంద్రం వద్ద 9:30 గ:లకు గేట్లు మూసివేయడం జరిగింది. తెలంగాణలో తొలి రోజు గ్రూప్-3 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఇవాళ సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మొత్తం 1401 పరీక్ష కేంద్రాల్లో పేపర్- 1 పరీక్ష 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ప్రశాంతంగా జరిగింది. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష ఎటువంటి ఆటంకాలు లేకుండా పరీక్షలు నిర్వహించారు. 1,380 గ్రూప్-3 పోస్టులకు నోటిఫికేషన్ రాగా.. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 5,36,477 లక్షల మంది అభ్యర్థులు అప్లై చేశారు. గ్రూప్-3 పరీక్షలు నవంబర్ నేటి నుంచి రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. మూడు పేపర్లుగా పరీక్ష ఉండగా.. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మొదటి పేపర్ పూర్తయింది.

మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండో పేపర్ నిర్వహించారు. మొత్తానికి గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి.






# విగ్రహ ప్రారంభాలపై కాదు ప్రజా అభివృద్ధి పై దృష్టి సాధించాలి,

**మామిడి హరీష్ బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి**

**తెలుగు వెలుగు నవంబర్ 17 ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులు ఒక అడుగు ముందుకు వేస్తే పది అడుగులు వెనుకకు వెళు తున్నాయంటూ ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు, 50 పడకల ఆసుపత్రి నిర్మాణం హామీలను గాలికి వదిలివేసి విగ్రహ శంకుస్థాపనలు, ప్రారంభలపై ఆసక్తి చూపించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పేదలకు ఇండ్ల పంపిణీ, రైతు భరోసా, రుణమాఫీ, నూతన రేషన్ కార్డులు, మహిళలకు 2500, నూతన పింఛన్ల నమోదు, కల్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం ఇస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా డిక్లరేషన్లు, గ్యారంటీల పేరుతో గారడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి 11 నెలలు గడుస్తున్నా మండలంలో అభివృద్ధి పనులకు మోక్షం లేదని,ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్టు ఎలాంటి కదలిక లేకుండా ఆగిపోయిందన్నారు. అభివృద్ధి, హామీల అమలు పట్ల నిలదీసే సమయం త్వరలోనే రానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మ్యాకాల మల్లేశం వజ్జేపల్లి శ్రీకాంత్ చిమ్మన గుట్టు శ్రీనివాస్ గురుముట్ల ప్రశాంత్ ఈదుల మల్ రెడ్డి దాసరి ప్రకాష్ సొల్లు రాకేష్ ఓరగంటి రాజశేఖర్ తదితరు పాల్గొన్నారు.



# ఆక్రమ అరెస్టులను ఖండించండి ఆంగోత్ చందులాల్

**మహబూబాద్ రూరల్ తెలుగు వెలుగు నవంబర్.17**

కొడంగల్ నియోజకవర్గం లో ఫార్మా కంపెనీల పేరిట లంబాడి, గిరిజన రైతుల భూములను లాక్కునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తిరుపతి రెడ్డి ప్రయత్నం గిరిజన, లంబాడి రైతులను అక్రమంగా జైల్లో నిర్బంధించిన రేవంత్ రెడ్డి,లంబాడీల ఓట్లతో గద్దెనిక్కి గిరిజన లంబాడి సోదరుల భూములను లాక్కోవడం సిగ్గుచూటు చలో కొడంగల్ అని గిరిజన సంఘాలు ఎల్ హెచ్ పి ఎస్ పిలుపునిస్తే,రాష్ట్రవ్యాప్తంగా ఎల్ హెచ్ పి ఎస్ 1-7-1997 సంఘాల నాయకులు అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి నీతిమాలిన చర్యగా అభివర్ణించిన ఎల్ హెచ్ పి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్ ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరినాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బోడా లక్ష్మణ్ నాయక్, సేవాలాల్ సేన చిన్న గూడూరు మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ అక్రమ అరెస్టులను సభ్య సమాజం ఖండించాలని మాట్లాడం జరిగింది








# ఆకట్టుకున్న జీనియస్ చెస్ అకాడమీ ఆహ్వానిత చదరంగం పోటీలు.

**కరీంనగర్ తెలుగు వెలుగు**

ఆదివారం జరిగిన జీనియస్ చెస్ అకాడమీ లో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఆహ్వానిత చదరంగం పోటీలు ఘనంగా ముగిసాయి. ఈ చదరంగం పోటీలకు ఉమ్మడి జిల్లా నుండి ముఖ్య చదరంగం క్రీడాకారులు 80 మంది పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పడాల అజయ్ బిల్డర్ మాజీ సర్పంచ్, ఉపాధ్య సంఘం అధ్యక్షుడు కోన శ్రీనివాస్, శ్యాం కుమార్ ,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ ,ఆర్బిటర్ అరుణ్ ,రంగవేణి ,కోచ్ లు సృజన్ కుమార్ ,అభిరామ్ ,నితిన్ ,తరుణ్ ,శ్రీనిజ తదితరులుపాల్గొన్నారు




# ఘనంగా చిలుక సతీష్ బాబు జన్మదిన వేడుకలు

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా నవంబర్-17తెలుగు వెలుగు**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం లిటిల్ స్మైల్ ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లలకి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు అభిమానులు పాల్గొన్నారు..




## హత్నూర మండలం దౌల్తాబాద్ VSR గార్డెన్ జరిగిన నిశ్చితార్థ మహెూత్సవంలో పాల్గొన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,

**హత్నూర మండల్ నవంబర్ 17 తెలుగు వెలుగు**

నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్,శివ్వంపేట్ మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్,దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ వెంకటేష్, రియాజ్, ప్రముఖ సాంఘ సేవా అవార్డు గ్రహీత గంగాధర్, రాధక్రిష్ణ గౌడ్, అభిక్ ఖాన్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఘన సన్మానం

**మహాదేవపూర్ నవంబర్ 17 తెలుగు వెలుగు**

గత 26 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో అంటూ నవ సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ తనదైన శైలిలో వార్త కథనాలు రాస్తూ స్వచ్ఛందంగా ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా సామాన్య జర్నలిస్టుగా సేవలందిస్తున్న కాట్రైవుల లచ్చయ్య యాదవ్ ను జాతీయ పాత్రికేయ దినోత్సవం సందర్భంగా మండలంలోని రాపెల్లి కోట గ్రామంలో శనివారం రాత్రి యువ నేస్తం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కాట్రేవుల నవీన్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో రాపల్లి కోట గ్రామస్తులు శాలువార్త సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాట్రేవుల లచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. సేవలను గుర్తించి సన్మానించడం పట్ల స్వచ్ఛంద సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# రైతులతో కలిసి ఫీల్డ్ విజిట్ చేసిన నూజివీడు సీడ్స్ బృందం కొత్త రకం వరి విత్తనం

## 'శ్రీలిఅన్నపూర్ణ' సూపర్ ఫైన్ రైస్ రకం సాగయిన పొలాల్లో మెగా ఫీల్డ్ విజిట్

**పెద్ద అడిశర్లపల్లి నవంబర్ 17**

**తెలుగు వెలుగు**

వ్యవసాయ రంగంలో ఐదు దశాబ్దాల పరిశోధన అనుభవం కలిగిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సంస్థ కొత్తగా ఆవిష్కరించిన వరి విత్తనం "%చీూ- 7373 చీూ% శ్రీ అన్నపూర్ణ"కు తెలంగాణ రైతులు జేజేలు పలుకుతున్నారు. ఈ కొత్త వరి వంగడంతో సాగై, నిండుగా ఉన్న వరికంకులను చూసి సంబరపడుతున్నారు. నూజివీడు సీడ్స్ సంస్థ, నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి ఉమ్మడి మండలం కోదండపురం గ్రామంలో రైతు వెంకటయ్యకు "%చీూ- 7373 చీూ% శ్రీ అన్నపూర్ణ" వరి విత్తనాలను శాంపిల్‌గా ఇచ్చి సాగు చేయించింది. ఆ పైరు ఇప్పుడు కోతకు వచ్చింది. బరువైన, పొడవాటి వరి కంకులతో చేను కనులనిండుగా కనిపిస్తోంది. ఆ పొలాన్ని రైతు సోదరులందరికీ చూపించేందుకు, నూజివీడు సీడ్స్ కంపెనీ కోదండపురం గ్రామంలో 'మెగా ఫీల్డ్ విజిట్' నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కొత్త వరి విత్తనం పనితీరును, ఫలితాలను ప్రత్యక్షంగా తిలకించారు.

"%చీూ- 7373 చీూ% శ్రీ అన్నపూర్ణ" విత్తనం ఇంత అద్భుతంగా పండుతుందని తాను అస్సలు ఊహించలేదని, ఈ విత్తనాన్ని ప్రయోగాత్మకంగా సాగు చేసిన రైతు వెంకటయ్య చెప్పారు. శాంపిల్‌గా ఇచ్చిన ఆరు కేజీల విత్తనాలను ఆయన ఎకరం పొలంలో వేశారు. ఇప్పుడు, కోతకు వచ్చిన చేలో ఏపుగా, బలంగా, గొలుసుల్లా వేలాడుతున్న కంకులను చూసి వెంకటయ్య చాలా ఆనందంగా ఉన్నారు. ఎంత తక్కువ లెక్కించినా, ఎకరానికి 40 బస్తాలకు తక్కువ కాకుండా తీస్తానని ధీమాగా చెబుతున్నారు. పైరు బలంగా %ంa% నిటారుగా పెరిగిందని, అస్సలు పడిపోలేదని వెల్లడించారు. ఇదే ఉత్సాహంతో, "%చీూ- 7373 చీూ% శ్రీ అన్నపూర్ణ" విత్తనాన్ని మరో 20 ఎకరాల్లో వేసినట్లు వెంకటయ్య వెల్లడించారు.

నూజివీడు సీడ్స్ కంపెనీ వారి సంధ్య, సింధు వరి వంగడాలను కూడా తాను సాగు చేశానని రైతు వెంకటయ్య చెప్పారు. అవి సంధ్య %ంa% సింధు రకాలలాగే "%చీూ- 7373 చీూ% శ్రీ అన్నపూర్ణ" వరి విత్తనం కూడా తనకు చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. పెద్దగా నిర్వహణ లేకపోయినప్పటికీ పంట ఏపుగా %ంa% బలంగా ఎదిగిందని చెప్పారు. సుడిదోమ సహా ఇతర కీటకాల నివారణకు మందు కొట్టలేదని, ఆ అవసరం రాలేదని అన్నారు. పొటాష్ కూడా వేయలేదని, అయినా పైరు బలం బలంగా పెరిగిందని చెబుతూ, నిటారుగా పెరిగిన వరి పైరును చూపించారు.




నూజివీడు సీడ్స్ లిమిటెడ్ సంస్థ సగర్వంగా ఆవిష్కరించిన "%చీూ- 7373 చీూ% శ్రీ అన్నపూర్ణ" వరి విత్తనం నాన్-లాడ్జింగ్ సూపర్ ఫైన్ రైస్ రకం. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో దీనిని సాగు చేయవచ్చు. నాటు పద్ధతిలోనూ, నేరుగా విత్తిన సాగు పద్ధతిలోనూ చక్కగా పెరుగుతుంది. తెగుళ్లు, ఇతర వ్యాధులను బలంగా ఎదుర్కొనేలా "%చీూ- 7373 చీూ% శ్రీ అన్నపూర్ణ" విత్తనాన్ని శక్తిమంతంగా తయారు చేశారు. ఇతర రకాలతో పోలిస్తే, ఇది అగ్గి తెగులును అధికంగా నిరోధిస్తుంది. అంతేకాదు, ఇతర సూపర్ ఫైన్ రకాలతో పోలిస్తే, ప్రయోగాత్మక సాగులో 9% నుంచి 20% అధిక దిగుబడి ఇచ్చింది. అధిక ప్రమాణాలతో, నాణ్యతతో రైతులకు ప్రీమియం మార్కెట్ ధరలను, అధిక ఆదాయాన్ని అందిస్తుంది.

కోదండపురం గ్రామంలో నిర్వహించిన 'మెగా ఫీల్డ్ విజిట్'లో నూజివీడు సీడ్స్ లిమిటెడ్ మహబూబ్‌నగర్ రీజియన్ రీజినల్ మేనేజర్ రాములుబీ టెర్రిటరీ సేల్స్ లీడ్ సైదులుబీ మార్కెటింగ్ ఆఫీసర్లు రాము %ంa% సతీష్ రెడ్డిబీ మార్కెటింగ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాలకృష్ణ, ఇతర మార్కెటింగ్ సిబ్బంది, పాల్గొన్నారు.సినీ %ంa% జబర్దస్త్ ఆర్టిస్ట్ రాజమౌళి, ఆర్టిస్ట్ %ంa% కొరియోగ్రాఫర్ అనిల్ కందుకూరి ముఖ్య అతిథులుగా ఇద్దరూ కలిసి శ్రీ అన్నపూర్ణ వరి విత్తనం పనితీరు, ప్రయోజనాల గురించి రైతుల మనస్సుల్లో ముద్రించేలా రెండు స్కిట్‌లు ప్రదర్శించారు. అలాగే, జోకులు చెబుతూ, చలోక్తులు విసురుతూ రైతు సోదరుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన ఒక చారిత్రాత్మక నిర్ణయం

## తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**తెలుగు వెలుగు షాద్ నగర్/కేశంపేట, నవంబర్ 18:**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, కుల గణన ద్వారా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు లభిస్తాయని, అన్ని కులాల వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని కేశంపేట మండల మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. అదివారం పాపిరెడ్డిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా వారి గృహంలో కులగనన సర్వే జరిగింది. ఈ సందర్భంగా విశాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో తెలంగాణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నిర్భయంగా కుల గణన వివరాలు అందించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై సృష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు..





# కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా సురేష్

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్ 17**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన సైదాపురం సురేష్ ను కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడిగా నియమిస్తూ ఆదివారం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంతంగా కృషి చేస్తామన్నారు తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడుగా నియమించిన ఆలేరు ఎమ్మెల్యే గారికి రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు గారికి సుబ్బురు శ్రీనివాస్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాలరాజ్ జెయింట్ సెక్రెటరీ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు

# కళాకారుడు కొట్టే శ్రీధర్ కు ఘన నివాళులు

**తెలుగు వెలుగు ఆలేరు మండలం నవంబర్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామానికి చెందిన కళాకారుడు కొట్టే శ్రీధర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా జన చైతన్య కళామండలి రాష్ట్ర కన్వీనర్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిలిగే శ్రీనివాస్ , ఆలేరు బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి ఆదివారం తూర్పు గూడెం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మలరామారం మండలంలో గత సంవత్సరం ఎన్నికల ప్రచారంలో భాగంగా జన చైతన్య కలమండలి ఆధ్వర్యంలో ప్రదర్శన చేస్తునంగా ప్రోగ్రాంలోనే కుప్పకూలిపోయిన కొట్టే శ్రీధర్ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కూడా డప్పు కళాకారునిగా శ్రీధర్ ఎన్నో కార్యక్రమాలు చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అమరేందర్ కళాకారులు నిఖిల్ మధు నాగార్జున,కుమార్, కర్ణాకర్ రాము తదితరులు పాల్గొన్నారు.




# రైతు సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం

## - గత ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించింది

## - కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు

**మెట్ పల్లి తెలుగు వెలుగు (నవంబర్17)**



ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న రకాల వరి ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు రూ. 500 బోనస్ కచ్చితంగా ఇస్తామని తమ రాష్ట్ర మంత్రులు స్పష్టం చేశారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వరి ధాన్యం సేకరించిన వారంలోపే డబ్బులు చెల్లిస్తామన్నారు. సబ్ కమిటీ నివేదిక రాగానే రైతు భరోసా కూడా ఇస్తామని మంత్రులు స్పష్టం చేశారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతులకు చేస్తున్న లబ్ధి చూసి ఓర్వలేక మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ రైతులను రెచ్చగొడుతున్నారని, రైతుల కష్టాలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేస్తామని మాట తప్పారని, దీనికి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం సక్రమంగా ఏర్పాటు చేయక రైతులను గోసపెట్టుకున్నారని గుర్తు చేశారు. యాసంగిలో వర్షం కారణంగా ఎంతోమంది రైతుల ధాన్యం తడిచిపోతే కనీసం కొనుగోలు చేయకుండా రాక్షస ఆనందం పొందారని పేర్కొన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు రైతులకు అన్ని విధాలుగా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు. రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల రెచ్చగొట్టే మాటలు విని రైతులు ఆగం కావద్దని, వారి మాటలను తిప్పి కొట్టాలని కోరారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు అనవసరంగా రైతులను, ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకొని అభివృద్ధి సంక్షేమానికి తమ ప్రభుత్వంతో సహకరించాలని హితవు పలికారు.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690